# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 21, జూన్ 2025 | 16 పేజీలు





ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త : రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు.

## విడతలవారీగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ

- జిల్లాలో 73129 మంది రైతుల ఖాతాలు..
- 75 కోట్ల 13 లక్షల రైతు భరోసా నిధులు జమ
- ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం



2వ పేజీలో...

# నిన్నటి వాక్యాలు నేటి తిరుగు బాటు..

- బహిర్గతమైన కాంగ్రెస్ వర్గ పోరు
- కొండా పై పిసిసి సీరియస్
- కమిటి నివేదిక ప్రకారం చర్యలు తప్పవు
- నాయిని ఇంట్లో కాంగ్రెస్ ఏంఎల్ఏల బేటి
- అందరి అభిప్రాయాల మేరకు అధిష్టానానికి పిర్యాదు,చర్యలు

హన్మకొండ బ్యూరో.జూన్ 20.(ప్రభాత వార్త ) మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్న పిదప ఆ సందర్భంగా మురళి మాట్లాడిన మాటలు కాంగ్రెస్ వర్గాల్లో దుమారం రేగింది.టీడీపీ పార్టీని బ్రష్టు పట్టించి, మంత్రి పదవులు అనుభవించి, అటు చంద్రబాబు నాయుడు , ఇక్కడ కల్వకుంట చంద్రశేఖర రావును ముంచారని మురళి అన్నారు.

2 లో..

# సైబర్ మోసాలపై తస్మాత్ జాగ్రత్త..

డాక్టర్ శబరీష్.పి, ఐపిఎస్, జిల్లా ఎస్పీ

ములుగు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ప్రతికేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ కలిగి ఉండాలని సూచన

మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని

రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన

రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని ఆదేశాలు

మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు





2వ పేజీలో...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ శుక్రవారం ములుగు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ క్రమంలో ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆ ప్రాంత పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.రిసెప్షన్ సెంటర్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.






## మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ములుగు ముందుండాలి అదనపు కలెక్టర్ మహేందర్.జి



2వ పేజీలో...




# రైతు భరోసా నిధులు జమ

## జిల్లాలో 73129 మంది రైతుల ఖాతాలు..

## 75 కోట్ల 13 లక్షల రైతు భరోసా నిధులు జమ

## ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం.

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త :**

రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాల కు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరంకు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 73129 మంది రైతుల ఖాతాల్లో రూ.75 కోట్ల 13లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 20 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 9 మండలాల నుంచి 86273 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 103 కోట్ల 70 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, కాగా ఇప్పటి వరకు 73129 మంది రైతులకు 75 కోట్ల 13 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి. ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్ల సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ఏటూరు నాగారం మండలంలో 6247 మంది రైతులకు 6 కోట్ల 19 లక్షల రూపాయలు గోవిందరావుపేట మండలంలో 6021 మంది రైతులకు 6 కోట్ల 54 లక్షల రూపాయలు, కన్నాయిగూడెం మండలంలో 4399 మంది రైతులకు 4 కోట్ల 12 లక్షలు, మంగపేట మండలంలో 8949 మంది రైతులకు 11 కోట్ల 35 లక్షల, తాడ్వాయి మండలంలో 6306 మంది రైతులకు 7 కోట్ల 41 లక్షల, వెంకటాపురం మండలంలో 7150 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షల, వాజేడు మండలంలో 7665 మంది రైతులకు 6 కోట్ల 92 లక్షలు, ములుగు మండలంలో 16257 మంది రైతులకు 15 కోట్ల 53 లక్షలు, వెంకటాపూర్ మండలంలో 10135 మంది రైతులకు 10కోట్ల 11 లక్షల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని తెలిపారు. ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సైబర్ మోసాల పై తస్మాత్ జాగ్రత్త

**డాక్టర్ శబరీష్.పి, ఐపిఎస్, జిల్లా ఎస్పీ**

**ములుగు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

**ప్రతికేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ కలిగి ఉండాలని సూచన**

**మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశం**

**రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన.**

**.రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని ఆదేశాలు.**

**మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ శుక్రవారం ములుగు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ క్రమంలో ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆ ప్రాంత పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సిబ్బంది ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలని, ఫిర్యాదు అందిన వెంటనే విచారణ అధికారిని నియమించి విచారణ అనంతరం ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అని అడిగి, స్టేషన్ మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రతి వర్టికల్ కు ఒక అధికారిని కేటాయించి ఎప్పటికప్పుడు రికార్డులు పెండింగ్ లేకుండా పని పూర్తి చేయాలని ఆదేశించారు. విచారణలో ఉన్న కేసులను పరిశీలించి మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంప్యూటర్ సిబ్బంది పనితీరును పరిశీలించి ఎటువంటి పని పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు ఫైల్ లు ఆన్లైన్లో అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన.. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, సిబ్బంది కూడా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎవరయిన గంజాయికి, మాదక ద్రవ్యాలకు బానిస అయితే వారిని రిహాబిలిటేషన్ సెంటర్ కి తరలించి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గేమింగ్, బెట్టింగ్ అప్లికేషన్ లు వాటి ద్వారా జరిగే మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. వాటి బారిన పడి ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహ్నిచాలి అని ఆదేశాలు జారీ చేశారు. యాక్సిడెంట్ తదితర కేసులలో స్వాధీన పరుచుకున్న వాహనాలను పరిశీలించి, అట్టి వాహనాలను వాహన యజమానులకు అందజేయాలని ఆదేశించారు. స్నిబ్బది ప్రతీ ఒక్కరిని విడివిడిగా వారు నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క వ్యక్తిగత సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ తనిఖీలో ములుగు డిఎస్పి రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, ములుగు సీఐ సురేష్, ములుగు పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.








# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ములుగు ముందుండాలి.

## మహేందర్.జి అదనపు కలెక్టర్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ రెవెన్యూ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య లక్ష్యాలు వివరించారు అందులో భాగంగా మన జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ముఖ్య లక్ష్యం నషా ముక్త్ భారత్ అభియాన్ నిషా లేని భారతదేశం కావాలనీ వాటి దుష్ప్రబావాలని ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని తెలియజేశారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా ములుగు జిల్లా ముందుండాలని కోరారు. ముఖ్యంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వారం రోజులు షెడ్యూల్స్ రూపొందించారనీ తెలిపారు. 21 జూన్ 2025 నుండి 26 జూన్ 2025 వరకు వరుసగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల పై ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా రూపొందించాలని తెలియజేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత ఎలా బలైపోతుందో వివరించారు. పత్రికల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యపర్చాలన్నారు.

# నిన్నటి వాక్యాలు... నేటి తిరుగు బాటు...

**బహిర్గతమైన కాంగ్రెస్ వర్గ పోరు...**

**కొండా పై పి సి సి సీరియస్ ...**

**కమిటి నివేదిక ప్రకారం చర్యలు తప్పవు...**

**నాయిని ఇంట్లో కాంగ్రెస్ ఏం ఎల్ ఎ ల బేటి**

**అందరి అభిప్రాయాల మేరకు అధిష్టానానికి పిర్యాదు, చర్యలు...**

**హన్మకొండ బ్యూరో. జూన్ 20.(ప్రభాత వార్త )**

మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్న పిదప ఆ సందర్భంగా మురళి మాట్లాడిన మాటలు కాంగ్రెస్ వర్గాల్లో దుమారం రేగింది. టీడీపీ పార్టీని భ్రష్టు పట్టించి, మంత్రి పదవులు అనుభవించి, అటు చంద్రబాబు నాయుడు , ఇక్కడ కల్వకుంట చంద్రశేఖర రావును ముంచారని మురళి అన్నాడు. దమ్ముంటే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలని సవాలు విసిరాడు. తన కూతురు కొండ సుష్మిత పటేల్ పరకాల నుండి పోటీ చేయడం ఖాయమని అన్నారు. మురళి చేసిన పలు మాటలు రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ వర్గాల్లో చర్చ నియాంశమైంది. నాయిని ఇంట్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీ..నిన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వాక్యాలపై కాంగ్రెస్ వర్గాల్లో వర్గ పోరు బహిర్గతమైంది. గతంలో కొండ వర్సెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గా కోల్డ్ వార్ నడిచేది. ఇప్పుడు ఏకంగా కాంగ్రెస్ రాష్ట్రం మొత్తం వరంగల్ జిల్లా రాజకీయాలపై దృష్టి సారించారు. వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఇంట్లో సమావేశమై కొండా వ్యాఖ్యలపై చర్చించారు. గతంలో కూడా కొండా మురళి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెదిరించడం చర్చకు వచ్చాయి. జిల్లాలో కొండ తీరుపై అధిష్టానానికి ఫిర్యాదు చేయనట్టు వారు తీర్మానించారు. దీంతోపాటు స్థానిక ఎమ్మెల్యేల అభిప్రాయాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని తీర్మానించారు. బీసీ కార్డు పట్టుకొని ఏమీ మాట్లాడిన చెల్లుతుంది అనుకోవడం అవివేకమని వారు నిర్ధారించారు. నాయన ఇంట్లో పరకాల ఎమ్మెల్యే రేవురు ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనగల వెంకట్ రామ్ నర్సింహారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు. కొండపై ఎంక్వయిరీ కమిటీ... ఇటీవల కొండ మురళి చేసిన వాక్యాలపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ గా తీసుకున్నాడు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న వర్గ పోరు మీద ఒక ఎంక్వయిరీ కమిటీని వేశారు . కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ప్రశాంతంగా నాన్‌గెజిటెడ్ సంఘాల ఎన్నికలు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 (ప్రభాతవార్త) : కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల (నాన్ గెజిటెడ్ మరియు నాల్గవ తరగతి ఉద్యోగులు) సంఘాల ఎన్నికలు శుక్రవారం ఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల మధ్య ప్రశాంతంగా ముగిసినట్లు, ఎన్నికల అధికారి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, క్యాంపస్, సుబేదారి కాలేజీ ల, కొత్తగూడెం యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, ఖమ్మం పి.జి.కాలేజీ ఉద్యోగులు పాల్గొన్నారని, జూన్ 21వ తేది (శనివారం) ఉదయం 11.00 గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నాన్ గెజిటెడ్ ఉద్యోగుల, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది అని తెలిపారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘంలో అధ్యక్ష పదవికి బి.నవీన్ కుమార్,



జి.నిరంజన్, ఉపాధ్యక్ష పదవికి మహమూద్ యూనస్, పి.భాస్కర్, జనరల్ సెక్రటరీ పదవి కి వి. తిరుపతి, సయ్యద్ అక్రం, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవి కి ఎ.సతీష్ బాబు, బి. రాజు, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్ మహిళా) పదవి కి బి. కృష్ణ వేణి, ఘౌసియా బేగం, ౼.దేవమ్మ, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవి కి జి.మధుకర్, టి.ప్రభాకర్, పి.సుశీల్, ట్రెజరర్ పదవి క్కి. ప్రవీణ్ కుమార్, టి. దామోదర్ లు బరిలో ఉన్నట్లు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంలో అధ్యక్ష పదవికి పి.గుమ్మయ్య, మెహమూద్ నిజాముద్దీన్, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవి కి మహేమ్మద్ వలిపాష, టి. రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవి కి ఎన్.ఐలయ్య, పి.వేణు, ట్రెజరర్ పదవికి టి.తిరుమల్ సింగ్, పి. రామనాథంలు బరిలో ఉన్నట్టు తెలిపారు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా పి. శ్రీధర్ వ్యవహరించగా, వివిధ కళాశాల పోలింగ్ కేంద్రాలలో సహాయ రిజిస్ట్రార్‌లు పోలింగ్ ఆఫీసర్‌లు గా వ్యవహరించినట్లు, పర్యవేక్షలు కే. శ్రీనివాస్, నాన్ టీచింగ్ సెక్షన్ సిబ్బంది పాల్గొనట్టు ఆచార్య రాజేందర్ తెలిపారు.




## పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 (ప్రభాతవార్త) :



రోజురోజుకు పెరిగిపోతున్న పర్యావరణ సమస్యలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణ ఉద్బోధించారు. శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ప్రాజెక్టు వర్క్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛందంగా మొక్కలను స్వీకరించి ఉచితంగా అధ్యాపకులకు తోటి విద్యార్థులకు అందజేసి పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక, పర్యావరణ సమస్యలపై అవగాహన పెంపకోవాలని కోరారు. మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణ దోహదపడుతుందన్నారు. చెట్ల పెంపకాన్ని ప్రతి ఒక్కరు విధిగా భావించాలని కోరారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాల అధ్యాపకులకు మొక్కలను పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. అలాగే విద్యార్థులు మొక్కలను నాటడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వాడా రాధికా రెడ్డి మాట్లాడుతూ కళాశాల ఆవరణలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటారు అని చెప్పారు. ఈ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతిజ్ఞ చేశారు. కళాశాల అధ్యాపకులు రాధికరెడ్డితో పాటు సూపరిండెంట్ బొల్లెపాక ప్రభాకర్, డాక్టర్ సంగాల ఎఫ్రామ్ రాజ్, ఈసీఈ రెండో ఏడాది విద్యార్థులు ఏ. సాయిసుధా, సిహెచ్. రక్షిత, ఎస్ శార్వాణి తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం

గూడూరు, జూన్ 20, (ప్రభాతవార్త)

ఓ బాలికపై ఇద్దరు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన సంఘటన మండలంలోని గుండెంగ గ్రామంలో జరిగింది. గుండెంగ గ్రామంలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చిన బాలికపై జల్లి గ్రామానికి చెందిన ఆమె సమీప బంధువు కర్ర యాకూబ్ అతని స్నేహితుడు కలిసి అత్యాచారానికి పాల్పడ్డారని గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ సంఘటనపై బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులపై శుక్రవారం రాత్రి ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

ఎంపీ కడియం కావ్య

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 20:



స్థానిక వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన శుక్రవారం వరంగల్ జిల్లా ఖిదిశఖి (జిల్లా అభివృద్ధి సహకార మరియు మానిటరింగ్ కమిటీ) సమావేశంలో ఎంపీ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవిద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో బాత్ రూమల నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు . ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీ సూచించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై చర్చ జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సీ బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9 సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

హన్మకొండ (ప్రభాతవార్త

జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్పర్తి లోని శుభమస్తు గార్డెన్స్ లో బొంకూరి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల మండల కమిటీ సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపివేయాలని, మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని,రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పనిచేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండు చేసింది.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలురైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతోపాటు నూతన కౌలుచట్టం చేయాలని కోరింది. ఉపాధిహామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 చెల్లించడంతోపాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని రమేష్ కోరారుసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు బరుపట్ల మహేష్ పుల్ల అశోక్ మాట్లాడుతూవిద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలుకు రమేష్ డిమాండు చేశారు. వీటిపై జులై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు..ఈ సమావేశంలో సిఐటియు హసన్పర్తి మండల నాయకులు సందేల బిక్షపతి,సంఘాల రాజు, సంఘాల సందీప్, మహిళా నాయకులు దేవమ్మ,సునీత, రజిత, మమత పాల్గొన్నారు




## ఆర్ట్స్ కళాశాల వార్షిక నివేదిక విడుదల!

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 (ప్రభాతవార్త) :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల కార్యాలయం రూపొందించిన 2024–25 ప్రెస్, మీడియా క్లిప్పింగ్స్ నివేదికను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి విడుదల చేశారు. ఈ మేరకు కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రతాపరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలలో మీడియాలో వచ్చే కథనాలను, వార్తలను డాక్యుమెంటేషన్ చేయడం ముందు తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందిన మాన్యువల్ డాక్యుమెంటేషన్ తప్పనిసరి అని ఆయన అన్నారు. ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పౌర సంబంధాల విభాగం ఆధ్వర్యంలో రూపొందించే నివేదిక విద్యార్థులకు అధ్యాపకులకు పౌర సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వి హరికుమార్, పూర్వ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ ఆది రెడ్డి, కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో యోగ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 (ప్రభాతవార్త) :

అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 పురస్కరించుకొని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, అధ్యాపకులకు యోగ చేయించడం యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ యోగా మానవ జీవితంలో నిత్యవసర సరుకుగా మారాలన్నారు. యోగ చేయడం వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ భాస్కర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయండి

### సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కి వినతి పత్రం అందజేత

కాటారం ప్రభాతవార్త

కాటారంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింకు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ శుక్రవారం వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరు శ్రీకాంత్ మాట్లాడుతూ.. కాటారం మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కాటారం శివారులోని ఊర చెరువును ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో సర్వే నెంబర్ 71 లో మినీ స్టేడియంను ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వంలో మినీ స్టేడియం కోసమని వచ్చిన



30లక్షల రూపాయలని ఖర్చు చేసి యువకులను క్రీడలకు ప్రోత్సహించే విధంగా గంజాయి, డ్రగ్స్ మహమ్మారి నుండి దూరం చేసేందుకు క్రీడల్ని బలపరిచేందుకు యువకులకు ఉపయోగపడే విధంగా మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. వచ్చిన 30 లక్షల రూపాయలు నిరాధారంగా నిలిచిపోతున్నాయని, గత ప్రభుత్వం కాటారం శివారులోని 49 సర్వే నెంబరు తిమ్మనుకుంటలో ఏర్పాటు చేస్తానని ఆర్భాటాలు సృష్టించి ఇప్పటివరకు మినీ స్టేడియంని కలగా మిగిల్చారని, ఇప్పుడైనా త్వరగా ఆ స్థలం కబ్జాకు గురికాకముందే కాటారం మండలకేంద్రంగా యువకులకు ఉపయోగపడే విధంగా క్రీడాభివృద్ధి జరిగే విధంగా ఆ స్థలంలో మినీ స్టేడియంను ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, రైతు సంఘం నాయకులు గుమ్మడి తిరుపతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




## వరల్డ్ రికార్డ్ కు అలకనంద

మల్హర్ రావు, జూన్ 20, ప్రభాతవార్త



మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ భరతనాట్య వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద గత 3 సంవత్సరాలనుండి ఎన్నో వేదికలపై తన భరతనాట్య నృత్య ప్రదర్శనను ప్రదర్శించి ప్రముఖుల చేతుల మీదుగా సుమారు వివిధ రకాల 20 జాతీయ మరియు అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు. అలకనంద గత వేదికలపై ఇచ్చినటువంటి అద్భుతమైన నృత్య ప్రదర్శనలను పరిశీలించిన అనంతరం ప్రముఖ రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు 21 వ సెంచరీ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థల ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ ఎమ్.హారిక మరియు తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ ఇసనపల్లి నగేష్ అలకనంద భరత నాట్యంలో వరల్డ్ రికార్డ్ చేయుటకు ఎంపిక చేస్తూ ఎంపిక నియామక పత్రం అందచేసినట్లు ఒక ప్రకటనలో తెలిపినారు. చిన్నారి అలకనంద భూపాలపల్లి పట్టణం బాలాజీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 7వ తరగతి చదువుతూ భరతనాట్యంలో ఏకలవ్య శిష్యురాలిగా రాణిస్తూ వరల్డ్ రికార్డ్ ఎంపికపట్ల గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు, తల్లిదండ్రులు, మరియు బాలాజీ స్కూల్ యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కేంద్ర పథకాలపై అవగాహన ఉండాలి

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్

మహాముత్తారం, జూన్ 20, ప్రభాతవార్త



కేంద్ర పథకాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సంతోష్ సూచించారు. శుక్రవారం మహాముత్తారం గ్రామంలోని రైతులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి సురక్షబీమా యోజన, జీవనజ్యోతిబీమా, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలతో పాటు, సైబర్ మోసాలు పెరిగిపోయాయని, ఆర్థిక మోసాలకు గురికావద్దని గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు అకౌంట్, ఓటీపీ గురించి అడి గితే వివరాలు చెప్పొద్దన్నారు. మోసానికి గురైతే 1930 నెంబరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంకులు అందిస్తున్న సేవలు, పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఓ రోహన్ , కౌన్సిలర్ మారగోని రాజేష్, సీఎస్పి రమాకాంత్, మరియు రైతులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను విస్తృతపరచాలి.. జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం పరిశీలన

మహాముత్తారం, జూన్ 20, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని కొర్లకుంట (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ )ను ఎన్క్యూ ఏఎస్ (జాతీయ నాణ్యత ప్రమాణాల బృదం ) గురువారం డాక్టర్ సునిత పలివల్ , డాక్టర్ గంగతరన్ పరిశీలించారు . బృందం సభ్యులు డాక్టర్ సునిత పలివల్ , డాక్టర్ గంగతరన్ పరిశీలించి వైద్య సేవలను విస్తృత పరచాలని వార తెలిపారు. ఈ సందర్భంగా రికార్డులను, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను క్షున్నంగా పరిశీలించి , వైద్య సేవలపై అంశాలను అడిగారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ అధికారులు డా. శ్రీదేవి డా .ఉమాదేవి , డాక్టర్ సందీప్, డిపిఓ. చిరంజీవి ,ఇంచార్జి జిల్లా క్వాలిటీ మేనేజర్ శరత్ , డి డి ఎం మధుబాబు , ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ లు రాజకుమారి జ్యోతి , మమత, డాటా ఎంట్రీ ఆపరేటర్ సుమన్ , ఫార్మసిస్ట్ భాగ్య లక్ష్మి , ల్యాబ్ టెక్నీషియన్ రాజు , ఏ ఎన్ ఎం లు ,ఆశలు పాల్గొన్నారు.



## నిరుపేదలకు గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### టీపిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య

మహాముత్తారం, జూన్ 20, ప్రభాతవార్త



నిరుపేదలకు ప్రతి ఒక్కరికి గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని టిపిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య పేర్కొన్నారు. శుక్రవారం మహా ముత్తారం మండలంలోని మాదారం గ్రామాన్ని ప్రభుత్వం పైలట్ గ్రామంగా ఎన్నుకోగా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వారు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి వారికి గూడు కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను ఏర్పాటు చేసి వారికి అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముక్కెర రాం నారాయణ గౌడ్, నాయకులు బోధ సమ్మయ్య, ముక్కెర రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ నర్సరీని సందర్శించిన సబ్ డిఎఫ్ ఓ

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త



మహాదేవపూర్ అటవీశాఖ డివిజన్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందీప్ రెడ్డి శుక్రవారం కాటారం సెంట్రల్ నర్సరీ సందర్శించారు. మొక్కల ఎదుగుదల గురించి తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. అదేవిధంగా కాటారం మండలంలోని గుమ్మలపల్లి అటవీ ప్రాంతం నందు కలియ తిరిగి జిల్లా అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాటారం రేంజ్ అధికారి స్వాతి, కాటారం డిప్యూటీ రేంజ్ అధికారి సురేందర్, బీట్ అధికారులు రాజేందర్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## రుద్రారం గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

మల్హర్ రావు, జూన్ 20, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి శుక్రవారం శంకుస్థాపన చేయడం జరిగింది. రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు సి ఆర్ ఆర్ నిధుల కింద 20. లక్షలు మంజూరు చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు రుద్రారం గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయతీ సెక్రెటరీ తొగరి సాయి చరణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి సంపత్, నస్పురి తిరుపతి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి ఎస్ ఎస్ డైరెక్టర్ సంగెం రమేష్, మాజీ వార్డ్ మెంబర్ మూరెత్తుల రమేష్, భీముని జగ్గయ్య సినియర్ నాయకులు చంద్రమోహన్, దుద్దిళ్ల సత్యం , చంద్రగిరి అశోక్ కొమ్మర రమేష్. తిరుపతి చిట్యాల లచ్చయ్య కంబల సారయ్య. శంకర్ కుర్చున్న సమ్మయ్య . రాము యుత్ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులల్లో 5610 దరఖాస్తుల స్వీకరణ

### ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సులు

కాటారం, జూన్ 20, ప్రభాతవార్త

భూభారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా కాటారం మండలం నుండి 5,610 రైతుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించినట్లు కాటారం తహసిల్దార్ ఏ. నాగరాజు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు శుక్రవారంతో ముగిసినట్లు తాసిల్దార్ తెలిపారు. గ్రామాలలో నేరుగా ప్రభుత్వ అధికారులచే రైతుల సమస్యల పట్ల దరఖాస్తులు స్వీకరించే అవకాశం భూభారతి రెవెన్యూ సదస్సులలో లభించిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ విషయమై తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ..సాధ్యసాధ్యాల మేరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో భాగంగా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో భూభారతి మండల కోఆర్డినేటర్ కొట్టే శ్రీహరి, నాయబ్ తహసీల్దార్ మార్క రామ్ మోహన్ గౌడ్, గర్దవర్ వెంకన్న, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను, ఎం వి యాక్ట్ సవరణ లను వెంటనే విరమించుకోవాలి

*జూన్ 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( సిఐటియు ) వరంగల్ రీజియన్ 4వ మహాసభ గురువారం రోజున సిఐటియు జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ హనుమకొండలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షుడు ఉప్పలయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ విచ్చేశారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ అధ్యక్షుడు సిహెచ్ రామచందర్ జెండా ఆవిష్కరణ చేసి మహాసభను ప్రారంభం చేసినారు. ఇట్టి మహాసభలో వక్తలు రాగుల రమేష్, ఉప్పలయ్య, ప్రభాకర్ రెడ్డి ఎస్ డబ్ల్యు ఎఫ్ వ్యవస్థాపకులు కే యస్ నారాయణ, మరియు వీరాంజనేయులు మాట్లాడినారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్లను ఎం.వి యాక్ట్ సవరణలు వెంటనే విరమించుకోవాలని అలాగే ఆర్టీసీలో కండక్టర్ డ్రైవర్ల పై పని ఒత్తిడి తగ్గించాలని, వేధింపులు ఆపాలని,



కోరినారు. పూర్వ ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకులను శాలువాలతో సన్మానం చేసినారు. చివరగా రీజియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వరంగల్ రీజియన్ గౌరవ అధ్యక్షులు గా జి. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షులు గా టి. ఎల్లయ్య, రీజియన్ కార్యదర్శి గా బి. య. చారీకోశాధికారి గా బి శంకర్‌ప్రచార కార్యదర్శి గా పి మహేందర్‌కల్చరల్ కార్యదర్శి గా ఓ కొమ్మాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు.




## నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన పింగిళి కళాశాల ప్రిన్సిపాల్

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 20 :*



హనుమకొండ కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన స్నేహ శబరీష్ ను పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ !! పీజీ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి మరియు కళాశాల అధ్యాపక బృందం నిన్న సాయంత్రం కలెక్టరేట్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించి కళాశాలకు ఆహ్వానించగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని, అధ్యాపకులు డా. రామకృష్ణా రెడ్డి, డా.రేణుక తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన బడిబాట కార్యక్రమం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 20:*

రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి వాసంతి తెలిపారు. నేటి వరకు అన్ని తరగతులలో కలిపి 3228 విద్యార్థులు నూతనంగా ప్రవేశం పొందినట్టు తెలియచేసారు. దీనిలో కేవలం ఒకటవ తరగతి లోనే 1133 మంది విద్యార్థులు ( ఇందులో ప్రైవేట్ పాఠశాలల నుండి 329 విద్యార్థులు) ప్రవేశం పొందారు. జిల్లాలోని స్థానిక సంస్థల, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వేసవిలోనే బడిబాట పట్టడం జరిగిందని తల్లి తండ్రుల, మహిళా సమాఖ్య సభ్యుల, అంగన్వాడీ ఉపాధ్యాయుల సహకారంతో బడిబాట నిర్వహించనట్టు తెలియచేశారు.

## గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

*ప్రభాత వార్తా సుబేదారి:*

గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారీన పడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్, ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారని అన్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో యువత వినాశనకరంగా మారుతుందని, యువతపై ఉన్న ఆశలు, ఆకాంక్షలు కన్న కలలు విచ్ఛిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయమన్నారు. ఐరాస ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్యదేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాధక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన వారోత్సవాలు అనగా 20.06.2025 మొదలుకొని 26.06.2025 కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించటం జరిగినది. అందులో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక అవగాహన జిల్లా కమిటీ సభ్యులు పోస్టర్ ఆవిష్కర్నిచడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నార్కోటిక్స్ డిఎస్పి సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవి. శ్రీనివాసరావు, ఎఫ్ ఆర్ ఓ రవికృష్ణ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ కేంద్రం రాము, తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులతో అర్హత గల నిరుద్యోగ ఎం ఇ డి విద్యార్థుల భవిత గోవిందా!

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 20:*

ప్రభుత్వ విద్యా కళాశాల (జి సి టీ ఇ) హనుమకొండ సుమారు 50 సంవత్సరాల పూర్వ వైభవాన్ని కోల్పోయిందని, పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు విచారము వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో పనిచేస్తున్న 70 సంవత్సరాల పైబడిన వృద్ధ అతిథి అధ్యాపకులు ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలని కలెక్టర్లను, స్థానిక ఎమ్మెల్యేను కలవడం నిజంగా విచారకరం. కే యు అన్యువల్ క్యాలెండర్ ప్రకారం 20242025 అకాడమిక్ ఇయర్ లోని చివరి పని దినం మే18 కాగా జూన్ 26 వరకు తమకు అవకాశం ఉందని అతిథి అధ్యాపకులు చెప్పడం దారుణం. అలాగే వారు పని చేసిన కాలం అంతా సక్రమంగా ఉన్నట్టు వారిని తొలగించగానే అన్ని అక్రమాలు జరిగినట్టు అసత్య ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరం. అతిధిఅధ్యాపకుల రిక్రూట్మెంట్ మార్గదర్శకాలపై ప్రి న్సిపాల్ s వాలని పై అధికారులను తప్పుదోవ పట్టించారనడం, అతిథి అధ్యాపకులకు గరిష్ట వయసు 65 సంవత్సరాలుగా నిర్ణయించడంలో ప్రిన్సిపాల్ ను లక్ష్యంగా చేసుకొని విమర్శించడం నిజంగా శోచనీయం. అది రాష్ట్ర ప్రభుత్వ పాలసీ మేటర్. ( విధాన నిర్ణయం). నిజానికి ప్రభుత్వ విధాన నిర్ణయాలలో ఒక కళాశాల ప్రిన్సిపాల్ పాత్ర చాలా చిన్నది. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ ఎస్ సీ ఈ ఆర్ టి, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎడ్యుకేషన్, ఓ యు సీనియర్ ప్రొఫెసర్లు, సిటీఇల ప్రిన్సిపాల్లు కలిసి ఉమ్మడిగా తీసుకునే విధాన నిర్ణయమది. ఒక్కరినే బాధ్యులు చేయడం, హాస్యాస్పదం. ఈ నిబంధనే 70 సంవత్సరాల పైబడిన గౌరవ వృద్ధ అతిథి అధ్యాపకులకు మింగుడు పడడం లేదు. తమకు అవకాశం లేనప్పటికీ తమ అప్లికేషన్ ఫామ్ లను తీసుకోవాల్సిందిగా కళాశాలలోని క్లర్కుపై ఒత్తిడి తేవడం చాలా అన్యాయం, చివరకు పోలీసుల జోక్యం లాంటివి జరగడం దురదృష్టకరం. ఎలిజిబిలిటీనే లేని వాటికి రసీదులు అడగడం ఇంకా దారుణం. అతిథి అధ్యాపకుల గౌరవ వేతనం ఇవ్వడానికి డబ్బులు అడిగారనేది సత్య దూరము. కళాశాల చరిత్రలో జీతాల కొరకు మరియు గౌరవ వేతనం కొరకు డబ్బులు అడగడం అనేది ఎన్నడూ జరగలేదు. ఒకవేళ ఎవరైనా అడిగి ఉంటే వారు కంప్లైంట్ చేయాల్సింది ఏసీబీ వారికి కానీ కలెక్టర్ కు కాదు. గౌరవ వృద్ధ అతిథి అధ్యాపకులు ఈ చిన్న లాజిక్ ఎలా మిస్ అయ్యారు? అనేది ఆశ్చర్యకరంగా ఉంది. ఇక పోస్టుల సంఖ్య విషయానికి వస్తే మొత్తము 14 పోస్టులు మంజూరు య్యాయి. ఇందులో ప్రస్తుతం పని చేసే వారిని మినహాయించి మిగతా సబ్జెక్టులకు మాత్రమే ప్రకటన చేయాలని మార్గదర్శకాల్లో స్పష్టంగా ఉంది. బయో సైన్స్ మరియు సోషియాలజీ మెథడాలజీల కొరకు ఇద్దరు ఉపాధ్యాయులు డైరెక్టరేట్ నుండి ఆర్డర్స్ తెచ్చుకొని పని చేస్తున్నారు ఉర్దూ కొరకు ప్రిన్సిపాల్ ఉన్నారు కావున అన్ని పోస్టులను ప్రకటించడం సాధ్యపడలేదు. అతిధి అధ్యాపకులుగా చేరి, పనిచేసిన దాదాపు గత 9 సంవత్సరాలలో సెల్ఫ్ ఎగ్జామ్స్ సీ టీ ఇ సెంటర్ కోల్పోయి పక్కనున్న పాఠశాల స్థాయికి మరియు ఇన్విజిలేటర్లుగా టీచర్ల స్థాయికి దిగజారింది. ఇంకా దారుణమైన విషయం ఏంటంటే మొన్నటి గురుకులాలు మరియు డీఎస్సీ పరీక్షలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారి సంఖ్య ఐదు శాతం కూడా మించలేదు. ఫస్ట్ లిస్టులో జాయిన్ అయిన ప్రతిభా వంతులైన విద్యార్థులు సెకండ్ లిస్టులో కాలేజీ మార్పు కొంటున్నారు అయినప్పటికీ వారు ఎంతో గొప్పగా మరియు ఘనంగా పనిచేశామని ఊహల్లో విహరిస్తున్నారు. సిటీఇలో జరుగుతున్న రచ్చ, పసలేని ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని పూర్వ విద్యార్థులు మరియు సొసైటీ ఫర్ చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ సంస్థ సభ్యులు కోరుతున్నారు.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*జూన్ 20, ప్రభాతవార్త,*

హన్మకొండ టౌన్ :టి.జి.ఎస్.ఆర్.టి.సి వరంగల్1 డిపో లో ప్రయాణికుల సౌకర్యార్థం 21.06.2025 శని వారం రోజున డయల్ యువర్ డి.ఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. 21. 06.2025 న శనివారం ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమము లో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడాలని డిపో మేనేజర్ మేనేజర్ కోరారు . ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు 21.06.2025 న శని వారం ఉదయం 11 గంటల నుండి 12.00 గంటల వరకు నేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి నుండి జిల్లా కోర్టు కు బాంబు బెదిరింపు

### ఉలిక్కిపడ్డ కోర్టు ప్రాంగణం

*ప్రభాత వార్తా సుబేదారి:*

శుక్రవారం రోజు మధ్యాహ్నం హనుమకొండ అదాలత్ జంక్షన్ లో గల జిల్లా కోర్టుకు గుర్తు తెలియని వ్యక్తి నుండి బాంబు బెదిరింపు కాల్ రావడంతో ఒక్కసారిగా కోర్టు ప్రాంగణం ఉలిక్కిపడింది . కోర్టు సిబ్బంది 100 నెంబర్ కి కాల్ చేయడంతో బాంబు స్క్వాడ్ పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రాంగణాన్ని తనిఖీ చేశారు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు



ములుగు వార్త

# ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,





గోవిందరావుపేట మండలంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత గురించి జిల్లా ఉద్యాన అధికారి దండు.సంజీవరావు శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని రాంనగర్ లో ఆయిల్ ఫామ్ సాగు, ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వంటనూనెల ఉత్పత్తి 16.69 మిలియన్ మెట్రిక్ టన్నుల కాగా 33.20 మిలియన్ మెట్రిక్ టన్నుల వినియోగం జరుగుతున్నదన్నారు. సంవత్సరానికి భారతదేశంలో పామ్ ఆయిల్ 259 లక్షల టన్నులు వినియోగానికి అవసరం కాగా 100 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే దేశీయంగా ఉత్పత్తి అవుతుందన్నారు.67!! పామాయిల్ ఇతర దేశంలో నుండి దిగుమతి సుంకం చెల్లించి తీసుకుంటున్నామన్నారు. మనదేశంలో 13.24 లక్షల ఎకరాల్లో సాగు ఉండగా ఇంకా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కావాలని వంటనూనెల దిగుమతి భారాన్ని తగ్గించడానికి భారత్ ఆయిల్ ఫామ్ మిషన్ పథకాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుందన్నారు.జె. శ్రీకాంత్ ఉద్యాన అధికారి ములుగు డివిజన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలపై 90!! రాయితీ అనగా ఎకరానికి రూ.11600/, 4 సంవత్సరాల వరకు అంతర పంటలు యాజమాన్యం కోసం రూ.16800/ డ్రిప్ పరికరాల కోసం రూ. 22,518 మొత్తంగా రూ.50918/ రాయితీ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తుందని తెలిపారు.ఆయిల్ ఫామ్ పంట కాకుండా సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకంలో మామిడి,జామ,నిమ్మ, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మల్చింగ్, పథకాలు అమల్లో ఉండగా మైక్రో ఇరిగేషన్ పథకంలో డ్రిప్, స్ప్రింక్లర్ కూడా రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా సౌర విద్యుత్తు మోటార్లు, డ్రిప్ తో పాటు ఆయిల్ ఫామ్ మొక్కలు 100!! రాయితీపై పట్టా కలిగిన పోడు భూములను కలిగిన గిరిజన రైతులకు ఐటిడిఏ, ఏటూరునాగారం ద్వారా మంజూరు కావడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తిగల రైతులు దరఖాస్తులను సమీప పెసా కోఆర్డినేటర్స్, మండలంలోని ఆయిల్ ఫామ్ ప్రతినిధి లేదా సమీప ఉద్యాన అధికారులు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్, కే ఎన్ బయో సైన్స్ మండల ప్రతినిధి సురేష్, నవీన్ నాయక్, ,రైతులు సోనియా నాయక్, భూక్య మోహన్, సీతారాం, సమ్మయ్య, సారక్క, రజిత, శారద, పాల్గొన్నారు.

## నేడే దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.

ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఉదయం ఏడు గంటలకు జరగనున్నాయి. గిరిజన భవనంలో దశాబ్ది అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలకు ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.ఈ యొక్క అంతర్జాతీయ యోగా దినోత్సవంలో అధికారులు, ప్రజలు,ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని,ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు సామూహికంగా యోగ ప్రాణాయామ,మెడిటేషన్ కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు ,జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (ఆయుష్) డాక్టర్ ఎన్ లీ చంద్ర, జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సంధ్య, యోగ ఇన్స్ట్రక్టర్స్ శివకృష్ణ ,హరిత, మానస పాల్గొననున్నారు.

# ఆదివాసీ భూభాగంలో ఆదివాసీలను రక్షిస్తూ కాపాడండి

తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఆదివాసి



**ములుగు, జూన్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని ఆది పూర్వం నుండి అనాదిగా అదే గ్రామంలో జీవిస్తున్నా ఆదివాసీలను ఆధారాలతో చట్టబద్ధంగా రక్షి స్తూ కాపాడాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ని కలిసిన తుడుం దెబ్బ, ఎమ్మార్పీయస్ ముఖ్య నేతలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చింత కృష్ణఆదివాసి మాట్లాడుతూ ములుగు జిల్లా భూభాగం భారత రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ భూభాగమని యిట్టి భూ భాగాన్ని కాపాడాల్సి న దేశ అత్యున్నత ఇండియన్ సర్వీసెస్ అధికారులే చోద్యం చూడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండలం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కేంద్ర కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న శివపురం షెడ్యూల్ ఏరియా గ్రామంలో అనాదిగా గ్రామాన్ని నిర్మాణం చేసుకొన్న వట్టం, పూనెం వంశస్తులైనటువంటి తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్ జిల్లా ముఖ్య బాధ్యులు పూనెం నాగేశ్వరరావు శాస్త్ర సాంకేతికం తో కూడిన అటవీ హక్కుల చట్టం పట్టా బుక్కు ఉన్నటువంటి ఆదివాసీ భూములను గిరిజనేతరులు అక్రమంగా లాక్కోవడం అంటే చట్టాలను ఏ విధంగా గిరిజన రక్షణ అధికారులు ఏ విధంగా రక్షి స్తున్నారో అధికారులు ప్రజలు ప్రజా స్వామ్య మేధావులు ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సమస్యను సమస్యగా కాకుండా కొంత సమయం వేచి ఉండాలి అని ఉన్నతాధికారులే చెప్పినప్పటికీ శివపురం గ్రామ ప్రజలలో (కొందరు మాత్రమే) గిజనేతరులైన వారు రెండు దినముల క్రితం రాత్రి కాల సమయంలో అటవీ హక్కుల ఆదివాసి ల పట్టా భూమిని ఆక్రమించు కోవాలనే దురుద్దేశంతో అట్టి భూమిని మళ్లీ సాగు చేసుకునే పనులను ట్రాక్టర్లతో చేయడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటాల కార్యకర్త నెమలి నర్సయ్యమాదిగ, నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక పోలీట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్యనాయక పోడ్, ఎమ్మార్పీఎస్/మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల స్వామిమాదిగ, తుడుం దెబ్బ, ములుగు జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ, తుడుం దెబ్బ, కార్యదర్శి ఈక జగ్గారావు, నాయక పోడ్ దెబ్బ మహిళా విభాగం జిల్లా నేత పెరుమాళ్ళ భాగ్యలక్ష్మి ‍ ‍ నాయక పోడ్, బుస్సాపురం ఏజెన్సీ ఆదివాసీలు కుర్సం ముత్తయ్య, ఉసం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి

సిహెచ్.మహేందర్ జి,జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ.

ఒకేసారి 3 నెలల రేషన్ పంపిణీతో

లబ్ధిదారుల కుటుంబాల్లో సంబరాలు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ (జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం) ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభించడం జరిగినది.జిల్లాలోని 222 రేషన్ షాపుల ద్వారా తేది.19 జూన్2025 నాటికి కేవలం19 రోజుల్లో 5,218 మెట్రిక్ టన్నులు సన్న బియ్యంను లబ్ధిదారులకు పంపిణీ చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో రేషన్ కార్డు దారులకు ఇబ్బందులు కలుగకుండా రేషన్ సన్న బియ్యం లబ్ధిదారులకు100 శాతం పంపిణీ చేయడం జరిగినదని ఒ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

ములుగు, జూన్ 20, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సిపిఐ జిల్లా సమితి సమావేశం ముత్యాల రాజు సిపిఐ ములుగు మండల కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలోని ప్రజా సమస్యలైన మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని. జిల్లాలోని రెవెన్యూ వారసత్వ ప్రభుత్వ తదితర భూములకు భూభారతిలో భూ సమస్యలు పరిష్కరించాలని. రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేసినారు. రైతులకు వ్యవసాయ అధికారులు పంటల పట్ల తగు సూచనలు చేయాలని అన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు అయినా ములుగు మండలంలోని బొగ్గుల వాగు, వాజేడు మండలంలోని మండికుంట ప్రాజెక్ట్, గుండ్ల వాగు ప్రాజెక్ట్, గోవిందరావుపేట మండలంలోని మార్పాపురం గ్రామానికి రామప్ప చెరువు కాలువ వెంకటాపూర్ మండలంలోని రామప్ప చెరువు నుండి కాలువ తదితర సాగునీటి సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయా ప్రభుత్వాలను ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. జిల్లాకు సమితి సమావేశంలో. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా, జిల్లా సమితి సభ్యులు. బండి నరసయ్య, గద్దం రామకృష్ణ, బట్టి సంతోష్, ఎండి నాసర్, రవి, కుమ్మరి సాగర్, జక్కుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## జూలై నుండి పాఠశాలలపై నిత్య పర్యవేక్షణ

ప్రతి పాఠశాలలో అధికారుల పర్యటన

**ములుగు, జూన్ 20, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై మాసం నుండి నిత్య పర్యవేక్షణ చేయనున్నారు.అకడమిక్ క్యాలండర్ ప్రకారం సిలబస్ ఫాలో అవుతున్నారా? లేదా?ఉపాధ్యాయుల బోధన విధానం – ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన ఎలా చేస్తున్నారు అనే అంశాలపై ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్ పరిశీలిస్తారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలు పిల్లల సాంకేతిక మరియు విద్యా నైపుణ్యాల స్థాయి ఏ మేరకు ఉందనే విషయంపై స్టూడెంట్ అసెస్మెంట్ బుక్కును పరిశీలిస్తారు. మధ్యాహ్న భోజన పథకం పాఠశాలల్లో సక్రమంగా అమలు అవుతోందా? విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సరఫరా అయ్యాయా లేదా? యూనిఫాం విద్యార్థులకు అందించారా లేదా? పాఠశాలలో శుభ్రత పరిస్థితులు ఎలా ఉన్నాయి? తాగునీరు తాగునీరు సౌకర్యం ఉందా లేదా అన్నది పరిశీలించనున్నారు.ప్రతి ఉపాధ్యాయుడు మరియు పాఠశాల సిబ్బంది వీటిపై పూర్తిస్థాయి సమాధానం చెప్పగలిగే విధంగా సిద్ధంగా ఉండాలి. విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలనీ ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులను అప్రమత్తం చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి

### రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్



**ప్రభాతవార్త ఏటూరునాగారం :** మండల కేంద్రంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గండపల్లి సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ హాజరై మాట్లాడుతూ భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన పథకాలు భారతదేశ అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కరపత్రాలు ద్వారా ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు . ప్రపంచ దేశాలలో భారత దేశ స్థాయిని ఉన్నత శిఖరాలకు ఎత్తుకెళ్లిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిది అని అన్నారు దేశమంతా భారతదేశం పౌరులు అంటే భారతీయులు ప్రపంచ దేశాలు ఈరోజు భారతదేశం వైపు ఎదురుచూస్తున్నాయని అన్నారు భారతీయ సంస్కృతి సంప్రదాయాన్ని సనాతన ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దే అని అన్నారు . ఈరోజు ములుగు జిల్లా వ్యాప్తంగా అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా బిజెపి ఇస్తున్న పథకాలు రాష్ట్రంలో కేంద్రం ఇచ్చే పథకాలకు బదులుగా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని పేరును మార్చి సంక్షేమం అందజేస్తున్నారు అని చెప్తున్నారు తప్ప నిజానికి 100!! కేంద్రంలో ఉన్న బిజెపి మాత్రమే ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు . ములుగు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు మాత్రమే అని ,స్థానిక మంత్రి వర్యులు సీతక్క శంకుస్థాపనల పేరుతో కార్యక్రమాలు చేవడు తున్నారానారు. గిరిజన అభివృద్ధికి ఏర్పాటు చేసిన నిధులను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పేరుతో నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తున్నారు అని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి యొక్క గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించు కోవాలని ప్రజలను కోరారు ఇట్టి కార్యక్రమానికి గిరిజన జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం ,సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య ,మండల పార్టీఅధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ,మండల ప్రధాన కార్యదర్శి కందది ఎలేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి అటిక నాగేశ్వరరావు దుర్గం దుర్గారావు మండల కార్యదర్శులు నరాల రవి ఎట్టి లక్ష్మయ్య కందకట్ల రమేష్ మండల సోషల్ మీడియా దుర్గం శ్రావణ్ లొట్టపిట్ట అజిత్ అల్లి నగేష్ ఇరుసవడ్ల జగన్ మల్లేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మేడారంలో ముందస్తు మొక్కులు

### భక్తులతో రద్దీగా మారిన జాతర పరిసరాలు,వివిధ పనులతో మేడారం ముస్తాబు , తాత్కిక పనులకుతెర, శాశ్వత పనులే కోట్లిదిరూపాలతో ముమ్మ రంగా పనులు, పనులను పరిశీలించన కలెక్టర్



**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 20** భక్తులరద్దీతో మేడారంలో ముందస్తుగా మొక్కులు సమర్పిస్తున్నారు. వచ్చే ఏడాదిలో ఫిబ్రవరి మాఘశుద్ధ పౌర్ణమిలో వచ్చెసమ్మక్క సారలమ్మ మహాజాతరకు భక్తులు ముందుగానే వస్తున్నారు. తెలంగాణా రాష్ట్రంలోని జిల్లాల నుంచియె కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా చత్తీష్ గడ్ రాష్ట్రాలకు చెందిన లక్షలాది మందిభక్తులు మేడారాన్ని సందర్శించుతున్నారు. భక్తులు కోరిన మొక్కుల కింద నిలువెత్తు బంగారం, వెండి,బంగారం, హుండిల్లో సమర్పించుతున్నారు. బుధ ఆది గురు వారాలే కాకుండా ప్రతీరోజు వేలసంఖ్యలో వస్తున్నారు. మొక్కుబడులతో గద్దెలపై కిక్కిరిసిన రద్దీ ఉంటుంది, భక్తుల రద్దీపెరిగితే ఎండోమెంట్ సిబ్బంది ఇద్దరు జగదీష్, బాలకృష్ణ ఉండిక్యూలైన్లలో పంపిస్తున్నారు.జాతరపరిసరాల్లో చెట్లకింద వంటావార్పుచేస్తున్నారు చెట్లకిందనె కోళ్లను మేకలను కోస్తున్నూ మొక్కుబడులు సమర్పించుతున్నారు..ముందస్తుగా పనులతో ముస్తాబు,,!!!!!!!!!!వచ్చెమహాజాతర కోసం ముందస్తుగా పనులు చేస్తున్నారు రూ 3,08 కోటాలతొ క్యాలైను పనులు చేస్తున్నారు. దేవతల వండగా రోజుకు ముందుగా వనంరోడ్డు నుంచివెల్లె గుట్టనుంచి కంకవణం తెచ్చెందుకు కొత్తగా సి సిరోడ్డును నిర్మిస్తున్నారు. కన్నెపెల్లి, ఊరట్టం గ్రామాలకు మంత్రిసీతక్క కృషితొ రోడ్లకు నఇరువైపుల మంజూరయ్యాయి. మరికొన్ని చేసెందుకోసం ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే చాలాపనులు శాశ్వతంగా ఉండెందుకు చేశారు.శాశ్వతపనులతొ మేడారం ముస్తాబు అవుతుంది. తాత్కాలిక పనుల బెడద ఈసారితొ ప్రభుత్వానికి తప్పినట్లుట్లయిందంటున్నారు.

# ఇంచెంచెర్వుపల్లి రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయాలి

*ములుగు, జూన్ 20, ప్రభాతవార్త :*



మండలం ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించి పూర్తిచేయాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు. ఆరు నెలలు కావస్తున్నా రోడ్డును పూర్తి చేయకపోవడాన్ని ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్న మంత్రిగారు, రోడ్డు కాంట్రాక్టర్ మరియు అధికార యంత్రాంగం స్పందించకపోవడం దారుణమని తెలిపారు.పేద ప్రజల ప్రాణాలపై ఈ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు ఏమాత్రం జాలి దయా లాంటివి లేకుండా కేవలం కమిషన్లు డబ్బులే పరమావధిగా ఆలోచన చేస్తున్నారని కోగిల మహేష్ తెలిపారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క ఆర్ అండ్ బి అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలని లేకపోతే కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ధర్నాకు దిగుతామని కోగిల మహేష్ హెచ్చరించారు. కేవలం శిలాఫలకాల శంకుస్థాపన కోసం చూపే శ్రద్ధను ప్రజల అభివృద్ధి కోసం ప్రజల ప్రాణాల పరిరక్షణ కోసం చూపితే బాగుంటుందని కోగిల మహేష్ తెలిపారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేయకపోతే కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ తరపున కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వానికి తెలిపారు.

# గణేష్ మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు ఐతుతో కలిసి వెళ్లిన ముంజాల

### అంత్యక్రియలకు భారీగా ప్రజలు తరలి వెళ్లాలని పిలుపు




**ములుగు, జూన్ 20, ప్రభాతవార్త :** గాజర్ల రవి అలియాస్ గణేష్ అన్న మృతదేహాన్ని తీసుకువచ్చేందుకు అశోక్ అన్న అలియాస్ అయితుతో కలిసి ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు, పి డి ఎస్ యు మాజీ జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్ తరలి వెళ్లారు.గాజర్ల రవి అలియాస్ గణేష్ 18 వ తేదీ ఉదయం 9 గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా మామిడి మిల్లి ప్రాంతంలో ఎన్కౌంటర్లో మరణించగా, రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఏర్పాటు చేయగా రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు గణేష్ అన్న బాడి కోసం నిరీక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గౌడ జేఏసీ ఐక్యవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ రంపచోడవరం లో గాజర్ల అశోక్ గౌడ్ తో కలిసి ములుగు గౌడ జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్ అర్ధరాత్రి 12 గంటలకు కామ్రేడ్ గణేష్ అన్న మృతదేవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగినది. ఉదయం 11 గంటలకు వెలిశాలలో శుక్రవారం రోజున అంత్యక్రియలు ప్రారంభమవుతాయని ముంజాల అన్నారు. ఆత్మీయ బంధువులు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు.




# వేటు పడింది....

### బుచ్చంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడి సస్పెండ్

*మంగపేట జూన్ 20, ప్రభాత వార్త,*



అనేక వార్త కథనాలతో ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ చర్యలు తీసుకుంది. క్రమ శిక్షణ లేకుండా పార్టీ కి మంత్రికి చెడ్డపేరు తీసుకోచ్చేలా చేసే వారిపై వేటు తప్పదని మండల పార్టీ అధ్యక్షుడు మైలా జయరాం రెడ్డి. హెచ్చరించారు. మంత్రి సీతక్క,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు మంగపేట మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో కొందరు నాయకులపై అవినీతి ఆరోపణలు రావడం తో పూర్తిగా ఎంక్వైరి చేయించి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశానుసారం రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క కి పార్టీ కి చెడ్డపేరు తీసుకొస్తే ఎలాంటి వారు అయినా ఎంత పెద్ద నాయకుడు అయినా కచ్చితంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించిన పద్ధతి మార్చుకోలేదు కనుక బ్బిక్షపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్య అదే ఊరు లో ఇందిరమ్మ ఇండ్లు ఇపిస్తాం అని డబ్బులు వసూల్ చేశారు అని ఆధారాలు ఉండటం తో అధిష్టానం నిర్ణయం మేరకు నాగయ్య ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది అదే విధంగా ఎవరైనా అవినీతి కార్యక్రమాలు చేసిన ప్రజల దగ్గర డబ్బులు అన్యాయం గా తీసుకున్న వారిపై కూడా కఠిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అని తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారు అన్నారు.

# జిల్లా కేంద్రంలో ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్



**ములుగు, జూన్ 20, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో పేదల ఆకలి తీర్చడం కోసం ప్రభుత్వం ఐదు రూపాయల భోజనం ఏర్పాటుచేసి పేద మధ్య తరగతి ప్రజల ఆకలి తీర్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ఒక పత్రిక ప్రకటనలో కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వివిధ పనుల రీత్యా జిల్లా వ్యాప్తంగా ఉన్న పది మండలాల నుండి పేద మధ్యతరగతి ప్రజలు రైతులు విద్యార్థులు యువకులు వస్తూపోతూ ఉన్నారని ఇలాంటి తరుణంలో రోడ్లమీద హోటల్లో కల్తీ ఆహారాలు భోజనాలు చేస్తున్నారని అన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సుదూర ప్రాంతాల నుండి అనేక మంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు వైద్యం చేయించుకోవడానికి కుటుంబ సభ్యులతో సహా ములుగు జిల్లా కేంద్రానికి వస్తున్నారని వారికి వైద్యం ఖర్చుల కంటే బయట భోజనం ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని ఈ ఐదు రూపాయల భోజనం పెట్టడం వల్ల అలాంటి ఎందరో పేదల ఆకలి తీర్చిన వారు అవుతారని అన్నారు. అలాగే అనేకమంది వంద రూపాయలు పెట్టి హోటళ్లల్లో భోజనం చేయలేని పరిస్థితులలో భోజనం లేకుండానే ఆకలితో అలమటిస్తూ ఇంటికి తిరుగు ప్రయాణం చేస్తున్నారని అలాంటి వారి కోసం జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో ప్రభుత్వం ఐదు రూపాయల భోజనం క్యాంటీన్ ఏర్పాటుచేసి పేద మధ్యతరగతి ప్రజల విద్యార్థిని విద్యార్థుల ఆకలి తీర్చాలని వారి ఆరోగ్యాలను కాపాడాలని కోరడం జరుగుతుంది జిల్లా కలెక్టర్ మరియు మంత్రివర్యులు సీతక్క చొరవ తీసుకొని భోజన క్యాంటీన్ ఏర్పాటు చేస్తే చాలామంది నిరుపేదలకు ఐదు రూపాయలకే మంచి భోజనం అందించే అవకాశం ఉంటుందని అన్నారు. వెంటనే కలెక్టర్ మంత్రి సహాయంతో ఈ ప్రక్రియను ప్రారంభించి ప్రజలను విద్యార్థులను నిరుద్యోగులను ఆకలి బారి నుండి కాపాడాలని కోరారు.

# విద్యార్థులు మత్తుపదార్థాలపై అవగాహన కలిగి ఉండాలి

**- విద్యార్థులకు డ్రగ్‌ఫ్రీ ఇండియా స్కీమ్‌పై అవగాహన**

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :*



విద్యార్థులు మత్తుపదార్థాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ సూచించారు. శుక్రవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ నల్సా యొక్క డిఏడబ్ల్యూఎన్ (డాన్) డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్-2025పై జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎలా తయారవుతాయి, అవి మనుషులపై ఎలాప్రభావం చూపుతాయి, వాటికి యువత ఎలా బానిసలు అవుతారు, మాదకద్రవ్యాలు అమ్మేవారు చిన్నపిల్లలను ఎలా టార్గెట్ చేస్తున్నారు, వారిని ఏ విధంగా బానిసలను చేస్తున్నారు అనే విషయాలపై విఫులంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఏ విధములైన తినే వస్తువులను తీసుకోరాదని, ఎవరిని నమ్మవద్దు అన్నారు. మాదకద్రవ్యాలు చాక్లెట్స్ రూపంలో గానీ, స్టిక్కర్స్ రూపంలో గానీ ఏరూపంలోనైనా ఉండవచ్చునని, జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్ఫోన్లను వాడవద్దన్నారు. ఇంటర్నెట్ వాడకం ఈవయసులో వాడరాదన్నారు. అపరిచితుల బండ్లపై లిఫ్ట్ ఇస్తాను అంటే వెళ్ళవద్దని, ఈవిషయంలో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెప్పిన మాటలు విని వారితో వెళ్ళవద్దని, కిడ్నాప్అయ్యే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా ఇక్కడ చెప్పిన విషయాలు ప్రతీ ఒక్కటికూడా మీ స్నేహితులకు బయట అందరికి మీరుకూడా తెలియచేయాలని, అలా తెలియచేయడం వల్ల మాదకద్రవ్యాల వినియోగం తగ్గుతుందన్నారు. డ్రగ్స్ కొనేవారు లేకపోతే అమ్మేవారు ఉండరని, అప్పుడే డ్రగ్స్ వాడకంలేని దేశం అవుతుందన్నారు. సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు పాఠశాల హెచ్ఎం వి.కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు ఎండి.అప్సర్, ఎన్.కనకయ్య, పీఎల్‌వి శేఖర్ పాల్గొన్నారు.

# జిల్లాకు రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గాలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని, ఇందులో భాగంగా జిల్లాలోని జనగామ నియోజకవర్గానికి అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, అందులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏటీసీ లను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఐటీఐలో ఎన్‌సీవీటీ అనుమతించిన ఇండస్ట్రీ 4.0ట్రేడ్స్ ఆధారంగా యువతకు ఆధునిక నైపుణ్యశిక్షణ అందించేందుకు టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంలో ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను స్థాపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏటీసీ సెంటర్ల ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఐటీఐ (పారిశ్రామిక శిక్షణ సంస్థలు)ను ఎటీసీ (అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్)లుగా అప్‌గ్రేడ్ చేసిందన్నారు. ఈ కేంద్రాలలో శిక్షణ పొందిన తర్వాత, యువత తమ సొంత కంపెనీలను కూడా ఏర్పాటు చేసుకోవచ్చున్నారు.

# రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ పరిశీలన

*దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త*



మండలంలోని వెంకటాపురం, మల్లంపల్లి గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ రైతు భరోసా కొత్త దరఖాస్తులను నర్సంపేట ఏడిఎ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఒక యూనిక్ ఐడిని ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు దీనిని అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. సీఎం కిసాన్ లబ్ధిదారులకు విడుతల వారిగా లబ్ధి పొందుటకు ప్రమాణికంగా ఫార్మరిజిస్ట్రేషన్‌లో నమోదు తప్పకుండా చేస్తూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు జారి చేసిందన్నారు. రైతులందరు ఫార్మరిజిస్ట్రేషన్ త్వరితగతిన నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, ఏఈవో వైజయంతి, రాజేష్, రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బైగాని వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఇదే గ్రామానికి చెందిన బూరుగు అశోక్ తల్లి వెంకటమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. మృతుల కుటుంబాలను కుమారుడు బైగాని రఘును శుక్రవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన కక్కెర్ల సారయ్య అనారోగ్యంతో బాదపడుతుండగా పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నాయకులు కామిశెట్టి ప్రశాంత్, కూస రమేష్, గుండెకారి రంగారావు, యాదగిరి సుభాకర్, గుండెకారి రవికుమార్, తొగరు వెంకటేశ్వర్లు, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, ఎండి. అక్బర్‌పాష, చంద్రగిరి రమేష్, ఆరెల్లి నాగరాజు, శంకేషి మణి, యాదగిరి మధు, కూస సుమన్, సాంబరాజు రాములు, పులి రమేష్, నగనబోయిన తిరుపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభ్యగం

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**

*నల్లబెల్లి, జూన్ 20, ప్రభాతవార్త*



ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభగ్యంగ వెల్లివిరుస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నందిగామ, రేలకుంట, ముచ్చింపుల, మూడుచెక్కలపల్లి గ్రామాలలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అందేలా కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు. ఈ ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని ఆయన గుర్తు చేశారు. మోసపూరిత వాగ్ధానాలను నమ్మి గత ప్రభుత్వంలో మోసపోయామని అలాంటి మోసాలకు తావివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా గృహ నిర్మాణ పథకం అమలు చేస్తామన ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం వల్ల ఆనందోత్సవాలు విరజిల్లుతున్నాయని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

*చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామిలు నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. అలాగే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమీనాబాద్ గ్రామాభివృద్ధి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. దశల వారిగా అర్హులైన వారందరికి అభివృద్ధి ఫలాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ, ఎంపిడివో శ్రీవాణి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి, మాజీ సర్పంచ్ జాటోతు స్వామి, రాములు, జాటోతు రఘు, జాటోతు ఈర్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*దుగ్గొండి, జూన్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరంలాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ చేసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు అందేవిధంగా చేస్తామన్నారు. ప్రతి గృహ లబ్ధిదారుడు గృహాలను త్వరగా పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరుచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఎంపిడివో డా.అరుందతి, ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డా.శారద, పంచాయతీ కార్యదర్శి వాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు, మాజీ సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, దంజ్యానాయక్, రామారావు, రాస చేరాలు, ఆవుల నర్సింహారెడ్డి, భరత్‌రెడ్డి, వేముల ఇంద్రదేవ్, కూర రాజేష్, సక్కుబాయి, పొగాకు వెంకటేశ్వర్లు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



ఎంజీఎం దవాఖానలో రోగులకుమెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి ఐసీసీయు, పిడియాట్రిక్స్, జనరల్, ఓ పి, పేషెంట్ అటెండెంట్స్ నిరీక్షణ గది, తదితర విభాగాలనుపరిశీలించారు. దవాఖానల్లో మౌలిక వసతులు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, ఆర్ఎంవో, విభాగాధిపతులను అడిగి తెలుసుకున్నారు. సుమారు మూడు గంటల పాటు ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య అధికారులతో క్షేత్ర స్థాయిలో కలియతిరిగి ఆసుపత్రి, పరిసరాలు, పారిశుద్ధం పరిశీలించి సమస్యలు తెలుసుకొని పరిష్కరణకు తగు సూచనలు చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాంటీన్ ను ఇతర స్థానానికి మార్చాలని, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న వైద్యం పట్ల తెలుసుకున్నారు. హృదయ చికిత్స విభాగంలో అమర్చిన కంప్లైంట్ బాక్స్ ను కలెక్టర్ తెరవగా, సక్రమంగా వైద్య సేవలు అందడం లేదని , సిబ్బంది దురుసుగా వ్యవహిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొనగా కలెక్టర్ తీరును మార్చుకొని మానవతా దృక్పథంతో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు.!!వైద్యులు సిబ్బందికి ఐడి కార్డులు ఉండాలన్నారు. దవాఖాన ఆస్తుల రక్షణ, రోగుల భద్రతా విషయంలో సెక్యూరిటీ సంస్థ బాధ్యత వహించాలని, జూనియర్ డాక్టర్లతోపాటు సెక్యూరిటీ, శానిటరీ, పేషెంట్ కేర్ సిబ్బందికి వేర్వేరుగా భద్రతా అంశాలపై కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంజీఎం పర్యవేక్షకులు కిశోర్, డి ఎం హెచ్ ఓ, ఎంపిడిసిల్ డీఈ మల్లికార్జున్, డిబిసిడిఓ పుష్పలత, ఆర్ ఎం ఓలు, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శిల్పారామం లో నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న బల్దియా మున్సిపల్ కమిషనర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



"తెలంగాణ అర్బన్ స్టార్టప్ ఛాలెంజ్" పై నిర్వహించిన వర్క్‌షాప్ లో పాల్గొన్న బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్. ఈ కార్యక్రమ నిర్వహణ లో భాగం గా నీరు, పారిశుధ్య విధానాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ, పట్టణ సేవలలో వినూత్నమైన పరిష్కారాలను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌స్థిరమైన పట్టణ మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ కాంట్రాక్టర్లు మరియు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ/దాతృత్వ భాగస్వాములను ఒకచోట చేర్చి అవగాహన కల్పించి భాగస్వాములను చేయడంరాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కమిషనర్ల (బిబీలీది మినహా) దృష్టిని ఈ అంశంపై ఆహ్వానించడం జరిగింది మరియు తిలీళిగీగి ఉప పథకంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ మరియు ఉపయోగించిన నీటి నిర్వహణ రంగంలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించి పరిష్కరించడం ఇట్టి ప్రయత్నంలో భాగంగా, నీరు, పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ మరియు పట్టణ సేవలలో వినూత్న పరిష్కారాల స్కేల్‌అప్‌పై దృష్టి సారించేలా కమిషనర్ లు ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులకు సూచించారు.

## నెక్కొండ అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ, జూన్ 20, ప్రభాతవార్త



అండర్ బ్రిడ్జి వద్దనున్న సైడ్ వాల్సు తొలగించు పనులు ఎలాంటి లోపాలు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నెక్కొండ అండర్ బ్రిడ్డ వద్దనున్న సైడ్ వాల్సు తొలగించుట గురించి ఆర్అడ్‌బి అధికారులతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చర్చించారాఉ. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, ఆవుల శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పొలిశెట్టి బానుప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మాజీ వార్డు మెంబర్ దిలీప్, బొడ్డుపెల్లి యాదగిరి, తాళ్లపెల్లి భాస్కర్, వ్యాపారస్తులు, నంగునూరి భాస్కర్‌రావు, పాక శ్రీనివాస్, దొడ్డ నగేష్, బొమ్మెర శ్రీనివాస్, కొత్తకొండ గణేష్, తాటిపాముల వెంకన్న, రాఘవేంద్ర బుక్‌స్టాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ మెడికల్ కాలేజీలో మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ప్రారంభం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



వైద్య మరియు శాస్త్రీయ రంగాలలో బిపరిశోధనలకు మద్దతుగా కాకతీయ మెడికల్ కాలేజీలో మల్టీడిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ (లీళిగీ) ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి ,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , జి డబ్ల్యూ ఎం సి మేయర్ గుండు సుధారాణి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి హెచ్ ఆర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ పంత్, డి. హెచ్. ఆర్ ప్రతినిధులు డాక్టర్ కుమార్ విక్రమ్, డాక్టర్ మోహన్ దాస్, జి ఎం సి నర్సంపేట ప్రిన్సిపాల్ హాజరై పరిశోధనలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరంగల్ జిల్లాను ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయడంలో ఈ ఏం అర్ యు కీలక పాత్ర పోషించనున్నదని, వైద్య సంరక్షణ మరియు శాస్త్రీయ పరిశోధనల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, "వైద్య విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా పరిశోధనలపైనా దృష్టి సారించాలి. ఈ యూనిట్ అందుకు సరైన వేదికగా నిలుస్తుంది. రాబోయే కాలంలో మన వైద్య కళాశాల నుండి ఎన్నో విలువైన పరిశోధనలు వెలుగులోకి రావడం చూడగలమన్న ఆశాభావం ఉంది," అని అన్నారు. అనంతరం, కళాశాలలోని ఎన్ఆర్ఐ ఆడిటోరియంలో డిహెచ్ఆర్ ప్రతినిధులు, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల సమక్షంలో, వైద్య విద్యార్థులతో కలిసి పరిశోధన ప్రాముఖ్యతపై ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. విద్యార్థుల ఉత్సాహం, ఆసక్తి అభినందనీయం అని వారు అభిప్రాయపడ్డారు.

## ఎన్‌సిసి, ఎయిర్‌వింగ్ ఆర్మీ మహిళా విభాగం ఆధ్వర్యంలో శ్రమదానం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్‌సిసి, ఎయిర్‌వింగ్ ఆర్మీ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్కూల్ అఫ్ మానేజ్మెంట్ బిల్డింగ్ ముందు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ జ్యోతి పాల్గొని ఎన్‌సీసీ కాడేట్స్‌ను అభినందిస్తూ పరిసరాలను శుభ్రపర్చడం పచ్చదనంను కాపాడుకోవడం ప్రతీఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు, ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి. ప్రసాద్, ఆఫీసర్ క్యాడట్ డాక్టర్ నహీద పర్వీన్, అధ్యాపకులు డాక్టర్ సురేష్, డాక్టర్ సోమశిఖర్, డాక్టర్ రమేష్, డాక్టర్ గిరిప్రసాద్ పాల్గొన్నారు.



వరంగల్ వార్త

## భాషబోయిన రవి మృతి భాదకరం

### మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గోలి రాజేశ్వర్ రావు

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలములోని సూరారం గ్రామానికి చెందిన భాష బోయిన రవి మృతి చెందడం భాధకరమని సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు అన్నారు ఈ సందర్భంగా పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు జెండా కప్పి మృత దేహానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టి పిసి సి కార్యదర్శి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చు శ్రీధర్ రావు బచ్చు బాపురావు పుల్లూరి శ్రీధర్ రావు ఎమ్మార్పీఎస్ నాయకులు మేకల చేరాలు పోలాటి వేణుగోపాలరావు ఇరువాలా సాంబయ్య కట్కూరి గౌతమ్ తంగళ్ళపల్లి రమేష్ మొలుగూరి భాస్కర్. కిషన్. దూలం ప్రభాకర్ సింగన బోయిన రాములు అంబాల స్వామి తంగళ్ళపల్లి కొమురయ్య జక్కరాజు భాష బోయిన వీరప్ప చల్లూరి వేణు రవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రవి మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన చేసిన సేవలు బడుగు బలహీన వర్గాలకు గుర్తుండే పనులు చేశారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు హాజరై నివాళులర్పించారు..

## నేడు ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశం

### ప్రతి ఒక్కరు హాజరు కావాలి

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలంలోని దామెర గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశం ఉంటుందని జిల్లా నాయకులు ఈ సందర్భంగా తెలిపారు వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న ఏ బి సి డి వర్గీకరణ ఆమోదం చేయుటలో ప్రతి ఒక్కరు బాగా సభలు అయినందుకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా నాయకులు సుకుమార్ ఈ సందర్భంగా తెలిపారు దామెర గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కమిటీ వేస్తున్నమని కమిటీకి ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఈ సందర్భంగా గంగరపు రాజు ఒక ప్రకటనలో తెలిపారు

## భాషబోయిన రవి మృతి భాధకరం

### తోటి స్నేహితులు

ప్రభాత వార్త ఎల్కతుర్తి



భాషా బోయిన రవి మృతి చెందడం బాధాకరమని ఆయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని తోటి స్నేహితులు మీడియా వివరించారు గురువారం రోజున లారీ ఆక్సిడెంట్ లో మృతి చెందడం బాధాకరమని ఆయన లేని లోటు బాధాకరమని సందర్భంగా. కలిసున్న రోజులో చక్కని మాటలతో పద్ధతి గల వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీలో చేదోడు వాదోడిగా ఉంటూ పలు కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరి ఇంట్లో కుటుంబ వ్యక్తిగా పద్ధతిగా ఉండే వ్యక్తిని ఆయన మృతి చెందడం మొదట అని ఈ సందర్భంగా తోటి స్నేహితులు తెలిపారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

**- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి**

**- డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*నర్మెట/తరిగొప్పుల, జూన్ 20 ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌పార్టీని గ్రామ గ్రామాన బలోపేతంచేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగించాలని, ఆ దిశగా ప్రతీకార్యకర్త సైనికుల్లా పనిచేయాలని డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, పార్టీ జిల్లా అబ్జర్వర్ బైకాని లింగంయాదవ్ అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి మండలాల ముఖ్య నాయకులు సమావేశానికి హాజరైన వారు మాట్లాడారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రానికి చేసింది ఏమిలేదని, అప్పులపాలు చేసి దివాలా తీయించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న 6గ్యారంటీలను ఇంటింటికివెళ్లి ప్రచారం చేయాలని సూచించారు.



కేసీఆర్ నియంతృత్వ పోకడలతో రాష్ట్రం దివాళా తీసిందని, కుటుంబ సభ్యులు లక్షలకోట్లతో విదేశాల్లో ఆస్తులు కూడా పెట్టారని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీనే మోసం చేసిన కేసీఆర్ రాష్ట్ర ప్రజలను నిండా ముంచారని, ఫుల్లుగా మందుకొట్టి ఇంట్లో పడుకున్నాడు తప్ప ఎన్నడు సమావేశాలకు హాజరు కాలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమం ప్రొఫెసర్ జయశంకర్ ప్రొఫెసర్ కోదండరాం దిశా నిర్దేశాలతో సకల జనుల సహకారంతో తెలంగాణను సాధించామని, కెసిఆర్ కుటుంబం గొప్పేమి లేదన్నారు. పార్టీలకు సేవలు అందించిన ప్రతి కార్యకర్తకు సముచితస్థానం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, వగలబోయిన యాదగిరి, జిల్లా నాయకులు పరిధుల యాదయ్య, అర్జున మధుసూదన్‌రెడ్డి, గొల్లపల్లికుమారస్వామి, అర్జున సుధాకర్‌రెడ్డి దేవులపల్లి ఈ భాగ్యలక్ష్మి, పులిరేణుక ఎస్ ఆర్ల అంజయ్య, ధరావత్ లక్ష్మి, చిలువేరు సంపత్, కూకట్ల చంద్రమోళి, ప్రజ్ఞాపురం శ్రీధర్, వలబోజు శ్రీనివాస్, భూక్య జయరాం, చెవుల పరుశరాములు, బుర్ర రాజు గౌడ్, గొల్లపల్లి బాలచందర్, మంద చంద్రయ్య, వంగభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

*బచ్చన్నపేట, జూన్ 20 ప్రభాతవార్త :*

జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్దఎత్తున నిర్వహించాలని, దండోరా జెండాను ఆవిష్కరించి అన్ని కులాల పెద్దలను సత్కరించి కృతజ్ఞతలు తెలపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా ఇంచార్జీ బోడ సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ బచ్చన్నపేట మండల ముఖ్యకార్యకర్తల సమావేశం శ్రీనివాసగార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఇంచార్జీ బోడసునీల్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ



మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేసి విజయం సాధించడం జరిగింది. ఈ పోరాటానికి అన్ని కులాలు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో దండోరా జెండాను ఆవిష్కరించాలన్నారు. నూతన కమిటీలు, ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి పెద్ద ఎత్తున వేడుకలు చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పి జనగామ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవిందర్, ఎంఎస్పి నాయకులు అల్వాల నర్సింగ్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, అల్వాల రాజు, నల్ల అంజయ్య, అల్వాల అనిల్, తుడుం రాజ్ కుమార్, పాకాల కుమారస్వామి, అల్వాల బాలరాజు, కనకయ్య, కొల్లూరి సంపత్ అల్వాల విజయ్ బెడ బుడగ జంగం మండల అధ్యక్షులు సిరిపాటి రాందాస్,చింతల చంటి,మోతె రవి, పస్తాం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కడియంను కలిసిన సీపీఐ నాయకులు



*రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :*

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం వారినివాసంలో మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు కడియంను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి మాట్లాడుతూ కంచనపల్లిలో డబుల్ బెడ్‌రూమ్, నియోజకవర్గంలో ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూమ్ ఇండల్లో ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలని, నీళ్లవసతి కల్పించాలని, కరెంటు సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా నియోజకవర్గంలో సిపిఐ పార్టీకి గతంలో కొన్ని ఇండ్లు ఇస్తానంటే లిస్టు తయారుచేసి ఇవ్వడం జరిగిందన్నారు. కాగా, కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు పాతూరు సుగుణమ్మ, ఆది సాయన్న, ఆకుల శీను, కావటి యాదగిరి, మండలనాయకులు పసుల దానేలు, కందుకూరి మల్లేశం వెంకటయ్య, కృపానందం, శ్రీలత గొంగళ్ళ అనిత, శోభ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

*మేళ్లచెరువు జూన్ 20 ప్రభాతవార్త*

శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెం కటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శుక్రవార సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి.

## ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

*రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :*



ప్రేమించిన యువతి దక్కక పోవడంతో తీవ్ర మనోవేదన గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన డ్యాగల కిరణ్ యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలపరిధిలోని జైన పెల్లి గ్రామశివారులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలప్రకారం మృతుడు కిరణ్ హైదరాబాదులో చిక్కడపల్లి నివాసం ఉంటూ అమెజాన్లో కొరియర్ బాయ్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని, అదే సమయంలో ఓయువతితో ప్రేమలోపడి విఫలమై ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు. మృతునికి తల్లిదండ్రులు సోదరుడు ఉన్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలకలు పంపిణీ

*రఘునాథపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :*



స్థానిక లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్, క్లబ్ పూర్వ అధ్యక్షులు లక్ష్మణ్, కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్, కోశాధికారి కోళ్ళరాజు, సభ్యులు కూరెల్లి వేద కుమార్, రహీం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



**జనగామ వార్త**

## ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి



*తరిగొప్పుల, జూన్ 20 ప్రభాతవార్త :*

ప్రజా ప్రభుత్వంలో ప్రతీఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్జర్వర్ బైకానీ లింగంయాదవ్, డిసిసి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నర్మెలోని కెఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన తరిగొప్పుల, నర్మెట ఉమ్మడి మండలాల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు.పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో పలు ఇందిరమ్మ ఇండ్లకు, బేడ బుడగ జంగాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి కాంగ్రెస్‌ప్రజా ప్రభుత్వం లో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం పొందడానికి ప్రతీకార్యకర్త సైకుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పండుగ కనకయ్య, అర్జుల పోషిరెడ్డి, బృంగిశివకుమార్, గంగం నరసింహారెడ్డి, మంద చంద్రయ్య, ఇంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పోషయ్య, గోరంతల వీరన్న, దామెర లూకా, యేసొబ్, సుంకరి యాదగిరి, కల్వరాజు, సదయ్య, భీమానాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా కోలుకోవాలని మేడారంలో పూజలు



*నర్మెట, జూన్ 20 ప్రభాతవార్త :*

హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ మండల జిల్లా నాయకులు శుక్రవారం మేడారంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు పూజలు నిర్వహించిన వారు నైవేద్యాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల కన్వీనర్ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, నాయకులు రాజలింగం బెడదాం సుధాకర్, ఆమడపు కిరణ్‌కుమార్ రెడ్డి, నక్కలరవి, బోయిన లింగం, మేకలరాజు, కుర్రరవి, మారబోయిన నరసింహులు, సిలుమోజు రాజు, లింగాల రమేష్, కుర్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పసరమడ్ల పాఠశాలను సందర్శించిన డీఈవో

*జనగామ రూరల్, జూన్ 20 ప్రభాతవార్త :*

జనగామ మండలం పసరమడ్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీఈవో తరగతులను కలియతిరిగి పరిశీలిస్తూ విద్యార్థులతో సంభాషించారు. కొన్ని గణిత సమస్యలు విద్యార్థులతో చేయించారు. అనంతరం విద్యార్థులను పుసనతకాలు, దుస్తుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణ తనకుమారుడు గరుడస్కంధను ఒకటవ తరగతిలో చేర్పించినందుకు పాఠవాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడిని సన్మానించి అభినందించారు. అదేవిధంగా పాఠశాల హెచ్ఎం కృష్ణ, ఉపాధ్యాయులు ఎం.నేత, జి.హేమలత చే రూపుదిద్దుకున్న 1, 2వ తరగతిగదులను ప్రారంభించి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అదేవిధంగా అంకితభావంతో కృషిచేసి పాఠశాల విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లడం ఖాయం

**-నర్సంపేట మాజీ**

**ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నల్లబెల్లి, జూన్ 20, ప్రభాతవార్త*




రోజు రోజుకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తుతుందని రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లడం ఖాయమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్ది మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గ్రామాలలో పరిపాలనను గాలికి వదిలేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికలు నిర్వహించే సత్తాలేదన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి బయపడుతుందన్నారు. నేను తెచ్చిన నిధులతోనే కాంట్రాక్టు పనులు చేస్తున్న గెలిచిన ఎమ్మెల్యే, గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రత్యేకంగా రెండు కోట్ల నిధులు కూడా తీసుకురాలేన్నారు. సొంత ఏజెన్సీ కాంట్రాక్టు పనుల కోసం అభివృద్ధి పనులను నిలిపి వేస్తున్నాడన్నారు. రామప్ప, రంగాయచెరువు ప్రాజెక్టుతో మండలాన్ని సస్యశ్యామలం చేశామని, కన్నారావుపేట గ్రామంలో రాష్ట్ర స్థాయి సంస్థ ఆర్టికల్చర్ రిసెర్చ సెంటర్ తీసుకువస్తే ఇప్పటి వరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ముఖ్యమంత్రితో సఖ్యత లేదు, మంత్రులతో సమన్వయం లేదని, నియోజకవర్గ అభివృద్ధిపైన సోయి అసలే లేదన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు. రుణమాపి పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. ప్రతి మహిళకు, వృద్దులకు, రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడుగాన్నారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నల్లబెల్లి మండలం ముందు వరుసలో నిలిచిందన్నారు. గెలిచిన ఎమ్మెల్యేకు నల్లబెల్లి మండలం, గ్రామాల తండాల అభివృద్ధిపైన విజన్ లేదన్నారు. నియోజకవర్గంలో తండలకు మంజూరైన బీసీ రోడ్లను సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్‌ను సెంటర్ లైటింగ్ పనులను రద్దు చేశారు. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించామన్నారు. అయినా కాని హామిలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిఫ్లోర్‌లీడర్, మండల పార్టీ అధ్యక్షుడు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు, గ్రామ పార్టీ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇంచార్జిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## సఖి సెంటర్ సేవలపై అవగాహన

*నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త*




సఖి సెంటర్ సేవలు, మహిళా హక్కులు, చట్టాలపై సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి అవగాహన పరిచారు. మండలంలోని లక్నెపల్లి గ్రామంలో వీవో సమావేశంలో మహిళా సంఘాల సభ్యులకు సఖి సెంటర్, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సఖి సెంటర్ మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్దుల శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని, మహిళలకు, పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయన్నారు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని మహిళలు ఏదైనా సమస్యలు ఉంటే 181కు, 14567, పిల్లలకు 1098కి ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ వణమ్మ, వీవోఏ రవీందర్, ఎస్‌హెచ్‌జీ మెంబర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

*నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త*



నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ జిల్లా యువజన, క్రీడల కార్యాల యం వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.పుల్లరి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జూన్ 21వ తేదిన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మిని స్టేడియం నర్సంపేటలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో ప్రశాంతంత విశ్రాంతి లభించడమే గాక మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని స్థిరమైన యోగాసనాల వల్ల వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగై ఏకాగ్రత పెరుగుతుందని రక్తప్రసరణ మెరుగవుతుందని, గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ముందు, ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి సమాజ సేవకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. హార్ట్ ఫుల్ నెస్ సొసైటి మాధవి, నీరజ్, సరోజన, యోగ, గురువులు, సదానందం, బాపూజి, వంశీకృష్ణ, బాపూజి, నరేంద్రచారి, బాబూజీ, డా.భారతి, సింగిరికొండ రజిని, దీప్తి, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, స్టేడియం కబడ్డీ ఇంచార్జి యాట రవికుమాం ్ముదిరాజ్, స్టేడియం రెజ్లింగ్ ఇంచార్జి కోచ్ సిరపురపు వమేష్, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జగన్, రవి, చంద్రమౌళి, అశోక్, రవిగౌడ్, శ్రీనివాస్, రమేష్, రాజు, శ్రావణ్, రాము, అశోక్, క్రాంతి, మనోహర్, శ్యాంప్రసాద్, సయ్యద్, ఈక సారమ్మ, గీతాంజలి, డీజీ స్కూల్ విద్యార్థులు స్టేడియం కబడ్డీ, రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన లక్ష్మణ్‌కు సన్మానం

*నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో సెక్యూరిటీ హెడ్ గార్డ్‌గా పదోన్నతి పొంది బదిలీపై కరీంనగర్ వర్క్ షాప్ వెళుచున్న భోజనపు లక్ష్మణ్‌ను శాలువ, పుష్పగుచ్ఛంతో డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, సెక్యూరిటీ టీం గోవర్ధన్, దేవేందర్‌లు సన్మానం చేశారు. అనంతరం డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి పదోన్నతి పొందిన లక్ష్మణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్యారేజ్ సిబ్బంది, డిపో ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలస్తీనా ఇరాన్లపై యుద్ద దాడులు అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే

*నర్సంపేట, జూన్ 20, ప్రభాతవార్త*




యుద్ధోన్మాదంతో సామాన్య ప్రజలను బలికొంటూ ఆర్థిక వ్యవస్థను చిన్న బిన్నం చేస్తూ ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించాలని చూస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలికే బిజెపి మోడీ పద్ధతులను మార్చుకోవాలని లేకపోతే ప్రజా వ్యతిరేకతను చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. నేడు ప్రపంచ వ్యవప్తాంగా సామ్రాజ్య వాదం- పెట్టుబడి దారీ విధానం సంక్షోభంలో చిక్కుకొని ఆ విధానం అనుసరిస్తున్న అమెకారికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్న కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాలపై ఆర్థిక సుంకాలు, ట్ర్యాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతరంగిక సమస్యలను సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోసి సామ్రాజ్యవాద, పెట్టుబడిదారి దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తుందన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడి పెట్టుబడిదారి వ్యవస్థను కూల్చాలలని పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, వంగాల రాగసుధ, కనకం సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

*నెక్కొండ, జూన్ 20, ప్రభాతవార్త*



మండలంలోని గొల్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ధోనికి రవి అమ్మమ్మ బట్టు ఐలమ్మ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, మాజీ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మాజీ జడ్పిటిసి సరోజహరికిషన్, మండల నాయకులు, బక్కి కుమారస్వామి, మాజీ సర్పంచ్ లింగాల వెంకన్న, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో వికసిత్ భారత్ మండల సంకల్ప సభ

*నల్లబెల్లి, జూన్ 20, ప్రభాతవార్త*



11 సంవత్సరాల నరేంద్రమోడి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాలపై అమృత్‌కాల వికసిత్ భారత్ సంకల్ప సభను నల్లబెల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి విచేసి మాట్లాడుతూ 11 సంవత్సరాల నరేంద్రమోడి ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన తెలియజేయాలని ఎన్నో సంవత్సరాలుగా దేశంలో అభివృద్ధికి నోచుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందకు సాగేలా విప్లవాత్మక నిర్ణయాలను నరేంద్రమోడి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. 11 సంవత్సరాల కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థను నాలుగో స్థానంలో తీసుకొచ్చిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వం చేసిందన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీను, జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్, మహబూబాబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొడ్డిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు ముస్లింల సన్మానం

*చెన్నారావుపేట, జూన్ 20, ప్రభాతవార్త*

చెన్నారావుపేట తహసీల్దార్ అబీద్‌అలిని ముస్లిం మైనార్టీ సోదరులు శుక్రవారం సన్మానించారు. ఇటీవలే నూతన తహసీల్దార్‌గా అబీద్ అలి నియమితులై విధుల్లో చేరారు. ఈ మేరకు ముస్లిం మైనార్టీ మండల కమిటి అధ్యక్షులు ఎండి.అయ్యూం ఆధ్వర్యంలో కార్యాలయానికి చేరుకొని తహసీల్దార్‌కు శాలువా కప్పి సన్మానించారు.అనంతరం ముస్లిం మైనార్టీలకు సంబంధించిన పలు అంశాలను వారు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మైనార్టీలు ఎస్‌కె ఖయాజ్, ఎం.ఎ. వహీద్, యాకుబ్, పాషా, బషీర్, జావిద్, రహీమ్, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

చిట్యాల, జూన్ 20 ప్రభాతవార్త:



భూమికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారత్ చట్టం 2025 తీసుకువచ్చిందని భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రవి అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో భాగంగా మండలంలోని వోడితల గ్రామంలో తహసిల్దార్ ఇమామ్ బాబా అధ్యక్షతన రెవెన్యూ సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా డివిజనల్ అధికారి ఎన్ రవి హాజరై మాట్లాడారు. భూములకు సంబంధించిన సమస్యలను వినతుల ద్వారా సేకరించి , వాటి సమస్యలను పరిష్కరించడం జరిగిందని పేర్కొ న్నారు, రెవెన్యూ సదస్సు లను ఏ లాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు తాసిల్దార్ ఇమామ్ బాబా తెలిపారు. ఇందుకు సహకరించిన రెవెన్యూ సిబ్బందికి, రైతులకు, గ్రామా ప్రజలకు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకుడు మూబి నుద్దీన్,, ప్రేమ్ కుమార్, దేవేందర్, లక్షీ మ్రకాంత్, శ్రీనివాస్, సతీష్, సమ్మయ్య, రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి కోటి రూపాయల క్లైయిమ్

**- అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**- టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా జీవిత భద్రత: సతీష్ జక్కుల**

కొత్తగూడెం క్రైం, జూన్ 20 - ప్రభాతవార్త:

పోలీస్ కానిస్టేబుల్ తన్నీరు అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ పాల్వంచ డిఎస్పి ఆఫీస్ నందు కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహించేవారు. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. పోలీస్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ సెప్టెంబర్ 2022న టాటా ఏ ఐ ఏ ద్వారా వార్షిక ప్రీమియంగా రూ.28,761 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. 13 డిసెంబర్ 2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గుడెం గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన నామినీగా ఉన్న తన్నీరు నాగలక్ష్మి జనవరి 8న క్లెయిమ్ ప్రక్రియ కొత్తగూడెం బ్రాంచ్ నందు ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మార్చి 28, 2025న క్లెయిమ్ మొత్తం రూ.1,00,00,000/ (ఒక కోటి)వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు సంవత్సరాలలోనే అనుకోని రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి తన్నీరు నాగలక్ష్మి బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరిగింది.

**- టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత...**

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల మాట్లాడుతూ... ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబ నేత జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి. ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడేళ్లలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్ రాహుల్ వెంకటేష్, లీడర్స్ తానికొండ నాగేంద్ర రెడ్డి, కొచ్చెర్ల కమలరాణి, భూక్యా తారాప్రసాద్, దేవునూరి శివప్రసాద్, కొర్ర రాములు, ఆనంద్ వర్ధన్, అనిల్ శివలీల, జాడి సుమన్, నాగలక్ష్మి, పావని, మహేష్ పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.




## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల ఆహ్వానం

**- సివిల్స్ లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు**

**- ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకర ణ**

**- సింగరేణి సీఎండీ బలరాం వెల్లడి**

కొత్తగూడెం, జూన్ 20 - ప్రభాతవార్త:

దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇటీవల విడుదలై సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు. ఈ ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్‌ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## జీఎం కార్యాలయంలో యోగా బూట్ క్యాంపు

**- పాల్గొన్న ఏరియా జీఎం శాలెంరాజు**

రుద్రంపూర్, జూన్ 20 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపలను నిర్వహిస్తున్నారు. ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా శుక్రవారం యోగ బూట్ క్యాంప్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ యోగ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ... ఈ యోగ క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరకమానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సు ను పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు."యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీలు ఏఐటియుసి యూనియన్ కే.సౌజన్య, ఐఎన్టియుసి యూనియన్ సిహెచ్.సాగర్, పాటు ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు, డీజిఎం(ఐఈడి) ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి. సత్యనారాయణ, బి. మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి. మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.




## ఏజెంట్ కు ఏ ఐ టి యు సి సన్మానం

భూపాలపల్లి, జూన్ 20, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా లో నీ కేటీకే 5 ఇంక్లైన్ వన్ గ్రూప్ ఏజెంటు బదిలీపై వచ్చిన మాటూరి రవీందర్ ను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన వారికి ఘనంగా చాలువతో సన్మానించి పూలవృక్షం ఇచ్చి సన్మానం చేయడం జరిగింది మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, పి నారాయణమూర్తి, నాగేంద్రబాబు, వై ప్రకాష, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్ , భీమ సుక్కన్న, పి సమ్మిరెడ్డి, ఎండి సర్వర్ మియా, జి సాంబయ్య, పి రాజయ్య, బి స దాకర్, జన్నరాజు తదితరులు పాల్గొన్నారు

## విప్లవ వీరుడికి అంతిమ వీడ్కోలు

**కంటతడి పెట్టిన కళాకారులపాటలు**

**వేలాదిగా తరలివచ్చిన జనం**

**హెర్వెక్కించిన వెలిశాల**

**అరుణాంజలి ఘటించిన ఎమ్మెల్యే**

టేకుమట్ల జూన్ 20 ప్రభాతవార్త

ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా అడవి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు గాజర్ల రవి అలియాస్ గణేష్ అభిమానులు, ప్రజా సంఘాలు, బంధుమిత్రులు కన్నీటి వీడుకోలు పలికారు. గణేష్ కు అంతిమ వీడుకోలు పలికేందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్ర, ఒరిస్సా, మహారాష్ట్రలకు చెందిన ప్రజాసంఘాల నాయకులు, ప్రముఖులు, కళాకారులు వెలిశాల గ్రామానికి చేరుకోవడంతో వెలిశాల గ్రామం ఎర్రజనసముద్రముగా మారింది. గణేష్ పాత్రిదేహానికి పూలమాలవేసి అరుణాంజలి ఘటించారు. అంతిమయాత్రలో విప్లవ గీతాలు, విప్లవ నినాదాలతో విప్లవ పోరుగడ్డ వెలిశాల ఎరుపెక్కింది. విప్లవ యోధుడికి అడుగడుగునా జోహార్లు అర్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గాజర్ల రవి పార్థికదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు. అనంతరం మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ నేత గాజుల రవి సోదరుడు మాజీ మావోయిస్టు నేత, ప్రస్తుత అధికార పార్టీ పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోకతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. రవన్న అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ తెలంగాణ తొలి స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, అమరవీరుల ఆత్మీయ బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అంజమ్మ, ఉపాధ్యక్షురాలు శాంతి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామర గట్టయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్‌నాయక్

గార్ల, జూన్20 ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని సెక్రటరియట్‌లో తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనులశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం ఇల్లందు కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అజ్మీర శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి పుష్పగుచ్చాలు అందించి శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి పొంగులేటి నేటి బయ్యారం పర్యటనలోనైనా ఏజెన్సీ ప్రజల ఆర్టిసి బస్ కల నెరవేరేనా....?

### మండలంలో ఏజెన్సీ గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించండి.

బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 20.



బయ్యారం మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం. ఈ మండల కేంద్రం నుండి మండల పరిధిలో చివరి గ్రామానికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్లు వెళ్ళాలి.కానీ మండల కేంద్రం నుండి ఏజెన్సీలో గ్రామాలకు ఎన్నో ఏళ్లుగా బస్సు సర్వీసు లేదు.విద్యార్థులు కాలేజీ కీ మండల కేంద్రానికి వచ్చి చదువుకోవాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చదువు కోసం ఆటోల్లో ప్రయాణం చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువు సాగిస్తున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడ్డప్పుడు వైద్యం కోసం వెళ్లాలన్న సరైన బస్ సర్వీస్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎన్నో ఏళ్లుగా ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసే లేదు.ఎంత అత్యవసరమైనా..సొంత వాహనంలోనో.? లేదా ఆటోలోనో.? ఏజెన్సీ గ్రామాలకు ప్రజలు వెళ్లాల్సిందే.గత సంవత్సరం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఏజెన్సీ గ్రామలలో పర్యటనలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు చేసిన సందర్భంగా మహిళలు,విద్యార్థులు, వృద్ధులు తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ కావాలని ఎమ్మెల్యే కీ వినతి పత్రం ఇచ్చారు.కానీ సంవత్సరం గడిచిన బస్ సౌకర్యం గురించి ఊసే లేదు. ప్రజలు రవాణా కష్టాలు మారలేదు.విద్యార్థులు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లాలన్నా.. గ్రామస్తులు ఏదైనా పని కోసం జిల్లా కేంద్రం మహబూబాబాద్ వెళ్లాలన్నా బస్సు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతం కావడంతో గ్రామాలకు ఇప్పటివరకు అసలు ఆర్టీసీ బస్సు ఊరికి వచ్చిందే లేదు.నేడు మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా నైనా ఏజెన్సీ ప్రాంతానికి బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## పల్లవి మోడల్ స్కూల్‌పై అసత్య ప్రచారాలు

పర్వతగిరి, జూన్ 20, ప్రభాతవార్త



పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటైన పల్లవి మోడల్ స్కూల్‌పై కొంత మంది నిరాదారణమైనటువంటి ఆరోపణలు చేసిన నేపథ్యంలో పాఠశాల కరస్పాండెంట్ అశోకచారి స్పందిస్తూ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ విధివిధానాల మేరకు ప్రభుత్వ పాఠశాలల పాఠ్యాంశాలను అనుసరిస్తుందని స్పష్టం చేశారు. కొంత మంది వ్యక్తులు, పాఠశాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అటువంటి నిరాధారణమైన ఆరోపణల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల నిబద్ధత గురించి వారికి హామీ ఇచ్చారు. ఉపాధ్యాయ వృత్తిలో 30 సంవత్సరాల అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తమ విద్యార్థులకు అధిక-నాణ్యత గల విద్యను అందించడంలో పాఠశాల యొక్క నైపుణ్యం అంఖితభావాన్ని తెలియజేశారు.

## జూన్ 26న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి.

### సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 20.



సేవాలాల్ రాష్ట్ర మహాసభను జూన్ 26, గురువారం మధ్యాహ్నం 1200గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు జరుపబడును.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ, రాష్ట్ర పాత కమిటీలు రద్దు చేస్తూ, నూతన కమిటీ మరియు అనుబంధ కమిటీలు ఎన్నిక నిర్వహించడం జరుగుతుంది.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా రాజ్యాంగం ఇచ్చిన ఫలాలు గిరిజనులకు దరిచేరలేదు. అందుకు నిదర్శనం నేటికి ఆర్థికంగా, సామాజిక, సాంఘీక సమానత్వం రాకపోవడం, వివక్షను అనుభవిస్తూ, అర్ధాకలితో, హత్యాచారాలతో, ఏజన్సీలో అనారోగ్య సమస్యలతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అర్ధాయుషుతో జీవనం కొనసాగిస్తున్నారు. న్నారు. నేటికి గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందక, బలమైన పౌష్టికాహారం అందక, సరియైన ఉపాధిలేక 50 శాతం గిరిజనులు ఉన్నారంటే అతిశయోక్తికాదు.సేవాలాల్ సేన సెప్టెంబర్ 9, 2015న రి.నెం. 927/2015ను వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ నాయకత్వంలో స్థాపించిన విషయం మనందరికి తెలిసిందే.రామ్ రామ్ మహారాజ్ దివ్యహస్తముల మీదుగా ఆనాటి తెలంగాణ మంత్రి ఈటెల రాజేందర్ సమక్షములో ప్రారంభించుకున్నాము. సేవాలాల్ సేన స్థాపన ముందు, స్థాపన తరువాత స్పష్టమైన తేడాను చైతన్యాన్ని, మన జాతికి ఘనమైన మార్పుకు కారణమైనది.ఈ సభ ఉద్దేశ్యం ముఖ్యంగా బంజారా బిడ్డల హక్కులకై,,,,సేవాలాల్ ప్రధానమైన డిమాండ్స్.కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి.నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలి. తిరుమల తిరుపతిలోని హతిరాం బావాజీ మఠ్ మహంతిగా బంజారా సాధువుని నియమించాలి.హతిరాం మఠ్ ఆస్తులను కాపాడాలి.గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ పెంచాలనే కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి. ప్రస్తుత జి.ఓ.నెం. 33 ద్వారా అమలు అవుతున్న 10!! కాపాడాలి. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. జి.నెం.3 స్థానంలో వేరొక జి.ఓ. ద్వారా 100!! ఉద్యోగాలు ఏజన్సీ గిరిజనులకు అమలు చేయాలి. ఎస్సీ/ఎస్టీ ప్రమోషన్లలో అడక్వేసిని తొలగించాలి. ప్రత్యేక ఎస్టీ కమీషన్ నియమించాలి. ప్రైవేటు రంగాలలో ఎస్సి,ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్ కల్పించాలి.ఎస్టీ పెండింగ్ సబ్సిడీ నిధులను తక్షణమే విడుదల చేయాలి. హైదరాబాద్ బస్తీలలో నివాసం ఉంటున్నప్రతి గిరిజన బిడ్డకు 120 గజాల భూమిలో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. (సింగరేణి బస్తీ, ఎన్.టి.ఆర్.నగర్ బస్తీ తదితర బస్తీలు) నిరుద్యోగులకోసం జాబ్ క్యాలండర్ విడుదల చేయాలి. మైదాన ప్రాంతంలో 5 ఐటిడిఏలు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తక్షణమే ఏర్పాటుచేయాలి.ఈ మహాసభలో మాళోత్ సైదా నాయక్,భూక్యా సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు.రమేష్ గిరిజి మహారాజ్,లకావత్ స్వరాజ్ నాయక్,నూనావత్ అశోక్ నాయక్,శ్రీనివాస నాయక్, కిషన్ నాయక్, దుర్గ,తదితర నాయకులు పాల్గొంటారు.

## ఎంపీపీఎస్ సీతారాంపురం పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ!

### హెచ్ఎం గుగులోతు.అర్జున్ నాయక్

మరిపెడ జూన్ 20 ప్రభాతవార్త;

మరిపెడ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు విద్యార్థులకు దాత లక్ష్మీ ౖ నారాయణ సహకారంతో శుక్రవారం బ్యాగులను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.రామచంద్రు మాట్లాడుతూ! ప్రభుత్వ పాఠశాలల పై దాతలు ఔదార్యం అభినందనీయమని అన్నారు. దాతలు స్పందించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగీలాల్, లింగాల. మహేష్ గౌడ్,కవిత, వెంకటేశ్వరరావు, ఆదిలక్షి ౖ, సందీప్ కుమార్,సారిక,సిఆర్పీ జానకిరాములు



## గుమ్మూనూరులో డెంగ్యూ కేసు నమోదు

మహబూబాబాద్ బ్యూరో, జూన్20 ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని గుమ్మూనూరు నందు మొదటి డెంగ్యూ కేసు నమోదైనట్లు ఎన్‌సివిడిసి డాక్టర్ సధీర్‌రెడ్డి తెలిపారు. డ్రైడే ఫ్రైడే సందర్భంగా గుమ్మూనూరులో వైద్యులు, వైద్యసిబ్బందితో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్యసిబ్బందితో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగిందని పెర్కొన్నారు. ఈసందర్భంగా పైరిత్రం స్ప్రే76లకు చేయించడం జరిగిందని, 33మందిని పరీక్షించి రక్తనమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందని ఆయన సూచించారు. ఇంటి చుట్టు పరిసరాలలో నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తినేముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఆహార పదార్థాల మీద ఆగలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జాగ్రత్తలు సూచించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ కవి, రచయిత జయరాజ్ ఇంటిలో స్ప్రే చేయించడం జరిగిందని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కిరణ్మయి, సబ్‌యూనిట్ అధికారులు వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారితోట శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ పాక రాజేందర్, ఏఎన్ఎం విజయకుమారి, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, ప్రజలు, తదితరులున్నారు.

## రైతుల ఖాతాలోకి రైతు భరోసా నిధులు మంజూరు

### - జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి విజయనిర్మల

మహబూబాబాద్ బ్యూరో, జూన్20 ప్రభాతవార్త:




రైతు భరోసా పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జిల్లాలో 1లక్ష 93వేల 851మంది రైతులకు వారివారి బ్యాంకుఖాతాలోకి రైతుభరోసా నిధులు మంజూరు చేయడం జరిగిందని మహబూబాబద్ జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, వ్యవసాయశాఖ ఏడిఏలు శ్రీనివాసరావు, మురళి,లతో కలిసి ఆమే పాల్గొని మాట్లాడారు. రైతుభరోసా పథకం 2025 కింద వానాకాలం సీజన్‌కు గాను పెట్టుబడి సహాయం ఇప్పటి వరకు మహబూబాబాద్ జిల్లాలో 1,93,851 మంది రైతుల ఖాతాల్లో ఎకరాకు 6వేలు చొప్పున 202.49కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందని తెలిపారు. ఇందులో 22108మంది ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు 30.24కోట్ల రూపాయలు పెట్టుబడి సాయంగా అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన పెట్టుబడి సహాయం, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, కలుపు మందులు కొనుగోలుకు సక్రమంగా వినియోగించుకోవడానికి అందించడం జరిగిందన్నారు.

# రైతు బరోసా కాదు ఇది ఎన్నికల బరోసా

## మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 20

ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం గత వానకాలం భరోసా యెగకొట్టి యాసంగిలో సగం మందికి ఇచ్చి మోసం చేశారని ఇప్పుడు ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ రైతు భరోసా అని రైతు భరోసా కాదు ఇది ఎన్నికల భరోసా అని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు మండల కేంద్రంలోని స్థానిక పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న ఇంటి వద్ద మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఇనుగుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పత్రికా విలేఖరులు సమావేశం శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మండలంలో మెజార్టీ



స్థానాలలో గెలుస్తుందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మండల నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో లో ఆరు గ్యారంటీలు 420 హామీలపై నిలదీయాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ముందుకు తీసుకువచ్చారని రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారని సన్న వడ్లకు బోనస్ ఓ బోగస్ గా మారిందని రైతు రుణమాఫీ 70!! శాతం మండలంలో పూర్తిగా కాలేదని ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు కాకుండా వారి పార్టీ కార్యకర్తలకే కేటాయించుకున్నారని ఆరోపించారు ప్రతి మహిళకు వృద్ధులకు దివ్యాంగులు రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలన్నారు కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో ముందుకు పోయిందని కాంగ్రెస్ వచ్చాక మళ్లీ పాత రోజులు గుర్తుకు వచ్చాయని ఎద్దేవ చేశారు మండల అభివృద్ధి కోసం కృషి చెస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన ఈనెల 25న బి ఆర్ ఎస్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని గ్రామ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని దిగ్విజయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ గుండా వెంకన్న, బేతమల్ల చంద్రయ్య, పింగిలి శ్రీనివాస్, మాలోతు మంజుల, గండు నాగన్న, గుండ్రపల్లి దేవేందర్, గుగులోతు నరేందర్, వాంకుడోత్ రవి, బూర రజనీకాంత్, గోపందాస్ కృష్ణ, కొమ్మనబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## లక్కీ డ్రాలో గెలపొందిన రైతులకు బహుమతుల ప్రధానం

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 20



మండల కేంద్రంలోని పవనపుత్ర ఆగ్రో ఏజెన్సీ షాపు గత నెలలో ప్రారంభించారు ఓపెనింగ్ రోజు నుండి ఈనెల 20వ తేదీ వరకు 5000 రూపాయల విలువగల పురుగు మందులను కొనుగోలు చేసిన వారికి లక్కీ డ్రా కూపన్ లు ఏర్పాటు చేయడం జరిగుతుందని తెలిపిన విధంగా శుక్రవారం రోజున రైతుల సమక్షంలో లక్కీ డ్రా ఓపెన్ చేయడం జరిగింది. అందులో మొదటి బహుమతి 3500 విలువగల డబుల్ మోటర్ స్ప్రేయర్ గుండబోయిన నవీన్, రెండవ బహుమతి 2500 విలువ గల తాడిపత్రి జాటోత్ యాకు, మూడవ బహుమతి 1500 విలువ గల తాడిపత్రి జరుపుల విజయ్ కు లక్కీ డ్రా లో గలుపొందారని తెలిపారు షాపు యజమాని వల్లంల మురళి మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించిన రైతులకు ధన్యవాదాలు మరియు బహుమతులు గెలిచిన వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి

తొర్రూరు జూన్ 20 ప్రభాతవార్త



పాలకుర్తి నియోజకవర్గం లో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు అన్నారు. తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ బావ సర్వే రమేష్ ఇటీవల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న యశస్విని, ఝాన్సీ రెడ్డిలు శుక్రవారం సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో రమేష్ రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు డాక్టర్ సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, పేరటి యాకూబ్ రెడ్డి, చెవిటి సధాకర్, మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్, రాజేష్ యాదవ్, బిజ్జాల అనిల్, చిదిరాల రవి, మనోహర్, అభిరామ్, మహేష్ యాదవ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సెల్ కోఆర్డినేటర్‌గా డా. శ్రీధర్‌కుమార్‌లోధ్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 20 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్‌ను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల దివ్యాంగుల సెల్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి ఆర్డర్ అందజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీధర్ కుమార్ లోద్ కు అభినందనలు తెలిపారు.

## పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు జూన్ 20 ప్రభాత వార్త

ప్తల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని మోలిక పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చింతలపల్లి, మాటేడు, పోలేపల్లి, మడిపల్లి, కంటయపాలెం, జమస్థాన్ పురం, గుర్తూరు, అమ్మాపురం, ఖానాపురం, చీకటియపాలెం, కర్కాల, వెంకటాపురం, వెలికట్ట, నాంచారి మడూరు గ్రామాలలో రూ. 2.70 కోట్లు సిఆర్ఆర్, ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులు, అంగన్వాడి భవనం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు, పార్టీలకతీతంగా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధిపరచనున్నట్టు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అంతర్గత రహదారులు ఏర్పాటు చేసి పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగు, సాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్టు హామీ నిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రెవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఎవరు అధైర్య పడవద్దని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించి వారి కడుపు నింపుతున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు సైతం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పుల్లారావు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, గుండాల నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పేరటి యాకుబ్ రెడ్డి, అశోక్ రెడ్డి, సునీత రాజేందర్, గంజి ప్రసాద్ రెడ్డి, రవీంద్ర చారి, విక్రం రెడ్డి, రాజేష్ యాదవ్, పింగిలి ఉష, రవి నాయక్, మెరుగు మల్లేశం, తూనం శ్రావణ్, మిత్తింటి హరీష్, వెన్నెం సోమిరెడ్డి, రామలింగం, దీకొండ మధు, బాలకృష్ణ, బచ్చలి లక్ష్మణ్, లింగన్న గౌడ్, మోకాటి వెంకన్న, నల్లమాస మహేష్, దేవేందర్ రాజు, తండ రవి, ఎర్ర వెంకటరెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, ఉపేంద్ర, అభిరామ్, మహేష్ యాదవ్, గిరిధర్, పరుశురాములు, చంటి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సొంతింటి కల సాధ్యం

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు జూన్ 20 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో 111 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకొనేవారికి ప్రభుత్వం రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నదని చెప్పారు. నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, వారి కలను సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో సాకారం చేస్తున్నామని స్పష్టం చేశారు. అర్హత ఉంటే ఎలాంటి సిఫారసులు అవసరం లేదన్నారు. రాబోయే నాలుగున్నరేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, మంగళ పెల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, ధరావత్ సోమన్న, వెంకటాచారి, దొంగరి రేవతి శంకర్, నర్కుటి గజానంద్, తూనం శ్రవణ్ కుమార్, భూసాని రాము, నల్లపు రాజు, అలువాల సోమయ్య, ముద్దసాని సురేష్, బిజ్జాల అనిల్, రాజేష్ యాదవ్, వెలుగు మహేశ్వరి, కల్లూరి కుషాల్, మనోహర్, చిదిరాల రవి, మహేష్ యాదవ్, భరత్, మధు, చంటి తదితరులు పాల్గొన్నారు.



# చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ ను మాఫీ చేయాలని వినతి

రామన్నపేట, జూన్20 ప్రభాతవార్త

చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ లను మాఫీ చేసి నూతన క్యాష్ క్రెడిట్లను మంజూరు చేయించి సహకార సంఘాలను బతికించాలని కోరుతూ చేనేత రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రామేశ్వరం, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, నకిరేకల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరు లక్ష్మీ నరసయ్య ,మోత్కూరు చేనేత సహకార అధ్యక్షులు జల్ది రాములు కలిసి శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టి ఎస్ డి డి సి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లను కలుసుకొని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాపోలు నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ కేవలం 50 కోట్ల రూపాయల లోపు మాత్రమేనని ,ఈ క్యాష్ క్రెడిట్లను మాఫీ చేసి నూతన క్యాష్ క్రెడిట్లను మంజూరు చేయిస్తే చేనేత సహకార సంఘాలు మరల పునర్ వైభవం



చెందుతాయని, చేనేత కార్మికులకు పని కల్పించే అవకాశం దొరుకుతుందని ఆయన తెలిపారు. అనంతరం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి టీఎస్ డిడీసి చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి లు వినతిపై స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి క్యాష్ క్రెడిట్ మాఫీ చేయించి నూతన క్యాష్ క్రెడిట్లను మంజూరు చేయించి చేనేత సహకార సంఘాల పునర్ వైభవానికి కృషి చేస్తామని హామీలు ఇచ్చినట్లు నరసింహ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయడం అభినందనీయం

రామన్నపేట, జూన్ 20 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు కృషి చేయడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ తెలిపారు. మండలంలోని బోగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు హ్యాండ్ రైటింగ్ నోట్ బుక్స్, నోట్ బుక్స్ ,ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతులలో ప్రథమ ,ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామస్తులు పాఠశాలకు అవసరమైన కనీస వసతులు కల్పించడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఒకటో తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఈ పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు నగదు బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల



విద్యాధికారి గవ్వ జ్యోతి ప్రధాన ఉపాధ్యాయులు మునుకు వెంకట్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే. శేఖర్ దాతలు కూనూరు సాయికుమార్ గౌడ్ ,మల్లేశం గౌడ్, మంజుల, మమత ,చింతల వెంకటేశం, ఏ ఏ పీ సి చైర్మన్ అంతటి ధనమ్మ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, శ్రీలత, కే. శేఖర్, కే. సదానందం గ్రామస్తులు, తల్లిదండ్రులు, మేరి కృష్ణ ,ఆంజనేయులు, నరసింహ, కడారి శీను, ధనుంజయ, అవంతిక ,రజిత, నవనీత, మానస, సంతోష, కళ్యాణి ,మంగమ్మ, భాస్కర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ కాలేజీ గ్రౌండ్ ను కాపాడాలని కలెక్టర్ కు వినతి

భువనగిరి రూరల్ జూన్ 20 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉంటుందని, భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉన్న స్థలాన్ని వేరే సంస్థలకు కేటాయించడాన్ని విరమించుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ మాట్లాడుతూ,... ప్రభుత్వం విద్యారంగ సంస్థలను తరలించడం, కళాశాల మైదానంలో ఇతర సంస్థల కార్యాలయాల ఏర్పాటును వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎలాంటి జోక్యం చేసుకోకుండా విద్యారంగానికి మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగా సంస్థలు ఇతర సంస్థలకు ఇవ్వడానికి ప్రయత్నిస్తే యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి



ఉంటే విద్యారంగా వ్యవస్థను అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,జిల్లా నాయకులు పాదరాజు ఉమాశంకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్,రత్నపురం శ్రీశైలం,ఎదుగని సంతోష్,గుణ్ణ తిరుమలేష్,ఉషాకిరణ్,పెంటబోయిన నాగరాజు,నాగు వినోద్,తుమ్మల నగేష్ ,పృథ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## తెలంగాణ రాష్ట్ర దేవాలయాల ఉద్యోగ జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు

భువనగిరి, జూన్ 20ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని6 ప్రధాన దేవాలయాలలోని ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నష్టపోతు ఇబ్బందులు పడుతున్నట్లు ఇంటర్నే పరిష్కరించి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు తెలిపారు. ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం పలువురికి వినతి పత్రాలు అందజేసినట్లు వివరించారు. సానుకూల స్పందన వచ్చినప్పటికీ తమ న్యాయమైన కోరికలు అమలు జరగడంలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు ప్రధాన దేవాలయాలలోని ఉద్యోగుల డిమాండ్లను ఆయన మీడియాకు వివరించారు. జీ.వో.888 ను దేవాలయాలలో ఉన్న పోస్ట్ లకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సవరణ చేయాలని,జీ.వో.261 లో కూడా పాచక పోస్టు లేని దేవాలయాలలో మంజూరు చేయాలని, అలాగే పదోన్నతులు కల్పించాలని వివరించారు.రిటైర్మెంట్ దగ్గరలో ఉండి బదిలీ కాబడిన ఉద్యోగులను వారి మాతృసంస్థ కు బదిలీ చేయాలన్నారు. పేపర్ ప్రమోషన్ పొందిన వారిని ఖాళీననుసరించి వారి మాతృసంస్థకు బదిలీ చేయాలన్నారు. చిన్న క్యాడర్ ఉద్యోగులను వారి మాతృసంస్థకు బదిలీ చేయాలని, అలాగే క్యాడర్ స్ట్రెంథ్ లో పోస్ట్ లేకున్నా బదిలీ కాబడిన ఉద్యోగులను వారి మాతృ సంస్థకు బదిలీ చేయాలని తెలిపారు. అన్ని ప్రధాన దేవాలయాలలో సర్వీస్ రూల్స్ ను ఒకేవిధంగా అమలు జరపాలని, దేవాలయ సిబ్బందియొక్క మెడికల్ ఇన్వాలిడేషన్ కేసులను వెంటనే పరిష్కరించి వారికి కారుణ్య నియామకాలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఆయా దేవాలయాలలో క్యాడర్ స్ట్రెంథ్ లో ఖాళీగా గల పోస్ట్ లను రెగ్యులర్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని, డి.సి క్యాడర్ దేవాలయాలకు 30!! ఎస్టాబ్లిష్మెంట్ చార్జెస్ పూర్తిగా ఎత్తివేయాలన్నారు.రిలీజియస్ సిబ్బంది, సెక్యులర్ సిబ్బంది యొక్క వేతనవ్యత్యాసాలను సవరించాలని రమేష్ బాబు ఈ సందర్భంగా కోరారు. జూకంటిక్రిష్ణ దయానంద్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

..మోతె జూన్ 20 ప్రభాత వార్త..

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సిరికొండ తదితర గ్రామాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. పండ్లు పంపిణీ చేశారు

# రెడ్ క్రాస్ కార్యాలయంలో నేడు మెగా రక్తదాన శిబిరం

భువనగిరి రూరల్ జూన్ 20 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యాలయ ప్రారంభోత్సవం కలదుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్!! రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు ఎం హనుమంతరావు, డిసిపి అక్షాంశ్ యాదవ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్లు హాజరై శనివారం ప్రారంభిస్తారు. అనంతరం ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా కార్యక్రమాన్నీ ప్రారంభిస్తారు. ఆ తదుపరి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ భువనగిరి శాఖ తోడ్పాటుతో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ జిల్లా, డివిజన్, భువనగిరి పట్టణ, మండల శాఖల ప్రతినిధులు రక్తదానం చేస్తారు. యువతను సేవా మార్గంలో నడిపించాలన్న లక్ష్యంతో కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ ,పాఠశాలల్లో జూనియర్ రెడ్ క్రాస్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తుంది. పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, గుండె నొప్పులు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన అటువంటి చర్యలు మీద సిపిఆర్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు రెడ్ క్రాస్ ప్రతినిధులు తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

బీబీనగర్, జూన్ 20 ప్రభాతవార్త:

ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జైనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం మండేలా గూడెం కు చెందిన ద్యాగల కిరణ్( 26) గత కొంతకాలంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నివాసము ఉండేవాడు. అమెజాన్ ఆన్లైన్ కొరియర్ గా పని చేస్తూ గత మూడు సంవత్సరాల క్రితం అమ్మాయిని ప్రేమించిన విషయంలో, ఆర్థిక ఇబ్బందుల వలన తరచూ బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో మండల పరిధిలోని జైన పల్లి గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి ద్యాగల ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

భువనగిరి, జూన్ 20 ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట ట్రాఫిక్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రమావత్ మాన్సింగ్ (43) గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రామావత్ మాన్సింగ్ (పోలీస్ కానిస్టేబుల్ నెం. 4581), యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో 2020 సంవత్సరం నవంబర్ 1వ, తేదీ నుండి (బ్యాచ్ 2020) పనిచేస్తున్నారు. ఇతడు నల్గొండ జిల్లా త్రిపురారం మండలం, దొంకతండ గ్రామ హ్యాంలెట్ కన్యతండ గ్రామవాసి మంగ్త కుమారుడు. ప్రస్తుతం అబ్దుల్లాపూర్మెట్ మండలం, మైత్రివనం కాలనీ, తొర్రూర్ గ్రామంలో నివసిస్తున్నారు, 19న రాత్రి సుమారు 7:30 గంటల ప్రాంతంలో, ఘట్కేసర్ ఓ. ఆర్. ఆర్. సర్వీస్ రోడ్డు నుండి పెద్ద అంబర్పేట్ వైపు పల్సర్ బైక్(టి. ఎస్. 05 హెచ్ 5900) పై వెళుతుండగా, పసుమాముల గ్రామం సమీపంలో (హయత్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని) ఓఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో గజి12 గిది 9612 నంబర్ గల టిప్పర్ లారీ ని ఢీకొట్టారు. నిర్లక్ష్యంగా ఎటువంటి హెచ్చరిక సూచికలు, భద్రతా జాగ్రత్తలు లేకుండా ఆపి ఉండడంతో మాన్సింగ్(పి 4581)నడుపుతున్న బైక్ నిలబడి ఉన్న టిప్పర్ వెనుక భాగాన్ని ఢీకొట్టింది.

# వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

**-చినుకు పడదు... చింత తీరదు**

**-ఖరీఫ్ సీజన్‌పై కమ్ముకున్న కరువు మేఘాలు**

**-చినుకమ్మ, వాన చినుకమ్మ నేల చిన్నబోయే చూడు బతుకమ్మ**

**-మేఘాల మీద దాగిండిపోకమ్మ ఆగమేగాల మీద నీవు రావమ్మ**

**-కంటిమీద కునుకు లేదమ్మ పల్లె కన్నీరు పెడుతుంది చూడమ్మ**

**-కరుణించి ఒకసారి రావమ్మ మాకష్టాలెన్నో తీరునమ్మ**

నర్సంపేట- ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నప్పటికి ఆశించిన మేరకు వర్షాలు కురియక పోవడం ఒక ఎత్తు అయితే, మిట్ట ఎండకాలం లాగా ఎండలు దంచికొడుతుండటంతో రైతులు వానచినుకుల కోసం నిత్యం ఆకాశం వైపు చూస్తున్నారు. ఎండలు కొట్టాల్సిన సమయంలో అడపదడుప కొట్టిన వర్షాలకు రైతులు ఆగమేగాల మీద దుక్కులు చదును చేసి పత్తి విత్తనాలు నాటారు. మరికొంత మంది వేరుశనగ, మొక్కజొన్న విత్తనాలు వేశారు. మే చివరి వారంలో కురిసిన



స్వల్ప వర్షాలకు విత్తనాలు మొలకెత్తాయి కాని గత 20 రోజుల నుండి ఒక చెనుకు కూడా రాలక పోవడంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వేసిన పంటలు మొలకెత్తి నీటి కోసం తల్లడిల్లుతున్నాయి. మృగశిర కార్తిలో వర్షాలు పడుతాయనే నమ్మకంతో రైతులు పంటలు సాగు చేస్తే ఇప్పటి వరకు ఒక వర్షం కూడా పడుక పోవడంతో పంటలను రక్షించుకోవడం కోసం రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది రైతులు బావుల క్రింద వేసిన పంటలను రక్షించుకునేందుకు పాట్లు పడుతుండగా వర్షంపై ఆధారపడిన తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వర్షాలు కురియాల్సిన సమయంలో బగబగ మండే సూర్యుడి వేడితో విపరీతమైన ఎండలు కొడుతుండటంతో ప్రజలు తట్టుకోలేని పరిస్థితి కనిపిస్తుంది. ఈ పరిస్థితి మరో పదిరోజులు కొనసాగితే ఖరీఫ్ సీజన్‌పై రైతులకు ఆశలు పోతున్నాయి. నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా రైతులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ముందస్తుగానే పంటలను సాగు చేశారు. డివిజన్ వ్యాప్తంగా అన్ని రకాల పంటలను సుమారు రెండు లక్షల విస్తీర్ణంలో సాగు చేశారు. ప్రధానంగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటలను సాగు చేస్తారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వేరుశనగ, మొక్కజొన్న, పత్తి పంటలను సాగు చేస్తుంటారు. ఈ సంవత్సరం కూడా ఎప్పటిలాగే రైతులు పంటలను సాగు చేశారు. కాని ఆశించిన మేర ఒక్క వర్షం కూడా ఇప్పటి వరకు కురియలేదు. చెరువులు, బావులు, కుంటలు, ఎండిపోయాయి. ప్రతి రోజులు రైతులు వర్షం కోసం ఆకాశం వైపే చూస్తు కాలం వెల్లదీస్తున్నారు. ఇప్పటికే ఒక్కో రైతు ఎకరా భూమిలో సాగు చేసేందుకు విత్తనాలు, దుక్కి చదునుకు సుమారు రూ.15 నుంచి 20 వేలు ఖర్చు చేశారు. తీవ్ర వర్షాభావం వల్ల మొలిసిన మొక్కలు ఎండిపోవడంతో తిరిగి రెండోసారి విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తి విత్తనాల ప్యాకెట్లకు ప్రభుత్వం గతంలో కంటే కొంత రేటు పెంచడం వల్ల ఈ సారి రైతులపై ఆర్థిక భారం పడింది. దీనికి తోడు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పత్తి విత్తనాలను వ్యాపారస్తులు బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయించారు. రూపాయలు 850 ఉన్న ప్యాకెట్‌ను రూ.1000, 1200 లకు విక్రయించారు. అయినప్పటికి రైతులు వెనుకాడకుండా విత్తనాలను కొనుగోలు చేశారు. మొదట ఊరించిన రుతు పవనాలు, మొకం చాటేసి నెలరోజులు గడుస్తుండటం వల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుంది. ప్రతి రోజు వ్యవసాయ బావుల వద్ద పంటలను రక్షించుకోవడం కోసం భగీరథ ప్రయత్నాలు చేస్తూనే వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా వర్షాలు కురిస్తే వ్యవసాయ పనులు సాగు అవుతాయనే ఆశతో రైతులు ఉన్నారు.

## రైతు భరోసా నిధుల జమపై రైతుల్లో ఆనందం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వానకాలం సాగును పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలా ల్లో 1,09,034 మంది రైతులకు 114 కోట్ల 43 లక్షల 75 వేల 762 రూపాయలు నేరుగా రైతుల ఖాతాలలో జమ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ నిధుల ద్వారా సాగు పనులను వేగవంతం చేయడానికి రైతులు సన్నద్ధమవుతున్నారన్నారు. రైతులు ఈ నిధులు తన ఖాతాలోకి చేరినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం చూపుతున్న కృషికి రైతాంగం స్పందిస్తూ సాంత్వనను వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల జమతో టింగు టింగు మంటున్న రైతుల సెల్‌ఫోన్లురాష్ట్ర ప్రభుత్వ రైతు భరోసా నిధులు జమతో రైతుల్లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. సాగు సీజన్ ప్రారంభానికి ముందు రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతులు ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. ప్రతి రైతు సెల్ ఫోన్‌కి నిధులు జమ బ్యాంక్ మెసేజ్ రావడంతో టింగు టింగు మంటున్నాయి. మనకు ప్రభుత్వం తోడుంది అనే భావనతో వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలు తీర్చుకునేందుకు రైతులు మొగ్గుతున్నారు. వ్యవసాయ భవిష్యత్తు పట్ల ఆశావహంగా ఉన్నారని రైతులు తెలిపారు. ప్రభుత్వం తరపున అన్నదాతలకు మద్దతుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం రైతుల జీవితాల్లో ఆర్థిక భద్రతను తీసుకొస్తుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మత్తుపదార్థాల అక్రమ రవాణాపై నిఘాపెంచాలి

**- అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మత్తుపదార్థాలు సమాజాన్ని భ్రష్టు పట్టించకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నార్కోటిక్స్ (మత్తు)పదార్థాల నియంత్రణపై తీసుకుంటున్న చర్యలను సంబంధిత కమిటీ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాజాన్ని భ్రష్టుపట్టించే మత్తుపదార్థాల అక్రమరవాణాపై నిఘాపెంచాలని, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలో రైల్వే, బస్‌స్టేషన్‌లలో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. వైద్యపరంగా మత్తు వినియోగించడంలో తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ఉండాలని వైద్యుల అనుమతి లేనిదే విక్రయాలను చేపట్టరాదని డ్రగ్స్ పర్యవేక్షక అధికారులను ఆదేశించారు. పాఠశాలలో కళాశాలల్లో మాదకద్రవ్యాలపై కార్యకలాపాలు చేపట్టి యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు తెలియజేశారు. ఈనెల 26వ తేదీ అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లు, కరపత్రాలతో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. నాషా ముక్త్ భారత్-2020 ఆగస్టు 15న ప్రారంభించబడినందున, దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేస్తూ నాషాముక్త్ భారత్ అభియాన్ కార్యకలాపాలను ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయ ప్రాంగణాలు పాఠశాలలపై దృష్టి సారించిందని తెలియజేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ ఖిమిషన్ పరివర్తనఖి కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఎన్‌ఎంబి కింద అవగాహన కార్యకలాపాలను నిర్వహించడానికి కమ్యూనిటీ విద్యావేత్తలను నియమించిందన్నారు. జూన్ 26న "అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేకదినోత్సవం" సందర్భంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగంతో సంబంధం ఉన్న ప్రమాదాలు, వ్యక్తులు, సమాజాలపై వాటి హానికరమైన ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ జూన్, 2025 మాసానికి సూచనాత్మక కార్యకలాపాల జాబితాను ప్రతిపాదించి నిర్వహించిన కార్యకలాపాలను ప్రతీరోజు సమీక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నదన్నారు. నాషాముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాస్థాయిలో వారం రోజుల కార్యకలాపాల కోసం శాఖ సమగ్ర ప్రణాళికను రూపొందించిందని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఐజీఎఎన్‌బి), ప్రహరీ క్లబ్‌లు, సంబంధిత జిల్లాల్లోని కమ్యూనిటీ విద్యావేత్తలతో సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. వ్యసనంతో సంబంధం ఉన్న తీవ్రమైన ప్రమాదాల గురించి అవగాహనతో పాటు విద్యను ప్రోత్సహించే వివిధ ప్రభావవంతమైన కార్యకలాపాలలో కమ్యూనిటీని చురుకుగా పాల్గొనేలా చేసి లక్ష్యంగా పెట్టుకోగా ఈ కార్యకలాపాలు పాల్గొనేవారికి పదార్థ దుర్వినియోగం యొక్క ప్రమాదాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య రహిత వాతావరణాన్ని సృష్టించే దిశగా సమిష్టి చర్యను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యం, విద్య, మహిళలు, శిశు సంక్షేమం, పోలీసుశాఖ ఈరంగంలో పనిచేస్తున్న సంస్థలవంటి శాఖల ప్రతినిధులతో జిల్లాస్థాయి నాషాముక్త్ అభియాన్ కమిటీలు జిల్లాల్లో అభియాన్‌ను నడిపించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాధాన్యతా క్రమంలో కార్యకలాపాలను చేపట్టడానికి జిల్లా స్థాయి నాషా ముక్త్ అభియాన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూన్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు చేపట్టే కార్యకలాపాలను వివరిస్తూ జిల్లా స్థాయిలో కమిటీ సమావేశము 21వ తేదీన అంతర్జాతీయ యోగా సందర్భంగా క్రీడలు నిర్వహణ 22వ తేదీన మాదకద్రవ్యాల ప్రభావిత ప్రాంతాల్లో అవగాహన కొరకు వర్క్‌షాప్‌లు, సెమినార్లు స్కూల్స్‌లోనూ కాలేజీల్లోనూ ఏర్పాటు చేయనున్నామన్నారు. అలాగే 23వ తేదీ మొక్కలు నాటడం కార్యక్రమంలో విద్యార్థులను పాల్గొనేలా చేయడం 24వ తేదీన సోషల్ మీడియా క్యాంపెయిన్ ఉంటుందని టీవీలలో లోకల్‌చానల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టడం జరుగుతుందని 25 వ తేదీన స్కూల్ సెండ్ కాలేజీలలో కాంపిటీషన్, స్ట్రీట్ ప్లే వంటివి చేపట్టనున్నామన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు స్లొగన్స్ పై కాంపిటీషన్ నిర్వహిస్తామని అన్నారు 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం చేపట్టి స్లొగన్స్ ర్యాలీలు నిర్వహించడం సంతకాలు సేకరణ ముఖ్య అతిథులచే ప్రసంగాలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరామ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజయ్య, ఇంటర్ విద్యఅధికారి జితేందర్‌రెడ్డి, ఏసిపి భీమ్ శర్మ, వైద్య శాఖ అధికారి మల్లికార్జున్‌రావు, ఎక్సైజ్ అధికారిని అనిత, డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.